Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 26 | సంచిక : 194 | హైదరాబాద్ | ఆదివారం 07 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

రిపోర్టర్లు కావలెను

PRAJA TELEVISION
The People's Favour

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

# కాలనాగులతో జాగ్రత్త

## 2028లో వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే



రాష్ట్ర భవిష్యత్తుపై బీఆర్ఎస్‌కు మాత్రమే విజన్ ఉంది

తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రవాసీయులు కలిసిరావాలి

మలేషియాలో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో కేటీఆర్

**హైదరాబాద్, జూన్ 06 (ప్రజాతీర్పు):** అద్భుతమైన చరిత్ర, సంస్కృతి కలిగిన మనందరం 'నాది తెలంగాణ, నాది తెలంగాణ జాతి, నేను తెలంగాణ బిడ్డను' అని సగర్వంగా చెప్పుకోవాలని బీఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ జాతిలో ప్రతి తరం ఏదో ఒక యు ద్ధాన్ని, రణాన్ని నడిపించిందని గుర్తుచేశారు. భక్త రామదాసు (కంచర్ల గోపన్న) నుంచి గోరటి వెంకన్న దాకా దిక్కార స్వరాన్ని వినిపించిన ప్రజా కళాకారుల నుంచి మొదలు కొని ప్రజానాయకులు ఎందరినో కన్న ఈ గడ్డ అత్యంత ప్రత్యేకమైనదన్నారు. ప్రకృతితో మమేకమై బతుకమ్మను జరుపుకునే, పువ్వులను పూజించి ప్రకృతిని ఆరాధించే ఒకే ఒక్క జాతి ఈ ప్రపంచంలో తెలంగాణ జాతి అని ఆయన స్పష్టం చేశారు. మలేషి యా దేశంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. మలేషియా తెలుగు అసోసియేషన్, బీఆర్ఎస్ ఎన్నారై మలేషియా శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ సంబరాలకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తు న్న ప్రవాస తెలంగాణ బిడ్డలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఉన్న ఊరును, కన్న తల్లిని మర్చిపోకుండా ఖండాలు దాటినా తెలంగాణ తల్లిని తలుచుకుంటూ ఆవిర్భావ దినోత్సవాలను ఇంత ఘనంగా జరుపుకోవడం గొప్ప విషయమని కొనియాడారు.

### కేసీఆర్ నాయకత్వంలోనే సాకారం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో జరుగుతున్నదని, అయితే ఈ ప్రత్యేక రాష్ట్రం ఊరికేనే రాలేదని కేటీఆర్ గుర్తుచేశారు. దశాబ్దాల పాటు జరిగిన తొలి తెలంగాణ ఉద్య మం, ఆ తర్వాత కేసీఆర్ సారథ్యంలో జరిగిన మలి తెలంగాణ ఉద్యమంతోనే ఇది సాధ్యమైందన్నారు. అనేక పదవీ త్యాగాలు, సవాళ్లను దాటుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వివరించారు. భారతదేశంలో చిన్న రాష్ట్రమైన తెలంగాణ సైతం అత్యంత తక్కువ కాలంలోనే అద్భుతమైన విజయాలను సాధించిందన్నారు. ఒకనాటి వలసల తెలంగాణను, కరువుల తెలంగాణను దేశానికి అన్నపూర్ణగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. ఒకనాడు అత్యంత వెనుకబడిన రాష్ట్రంగా పేరున్న తెలంగాణను ఆర్థిక అభివృద్ధిలో అగ్ర స్థానంలో నిలిపి, తలసరి ఆదాయంతో పాటు స్థూల జీఎస్డీపీలోనూ ప్రథమ స్థానానికి చేర్చామన్నారు. ఒకప్పుడు గేలి చేయబడిన తెలంగాణ సంస్కృతిని ఈనాడు సగర్వంగా ప్రపంచానికి

- మిగతా 2వ పేజీలో



# మోదీ దిగిపో..

## రాహుల్‌గాంధీని ప్రధానిని చేసుకుంటాం.. రాష్ట్రానికి నిధులు తెచ్చుకుంటాం

సంజయ్, కిషన్‌రెడ్డి తమాషా చేస్తున్నరు

ధాన్యం కొనకుంటే మీ సంగతి చూస్తా

మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వం

కేసీఆర్ హయాంలో విధ్వంసం

మేం వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం: కోహెడలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్‌కు శంకుస్థాపన

రూ. 2,284 కోట్ల తో 239 ఎకరాల్లో నిర్మాణం

**రంగారెడ్డి, జూన్ 6 (ప్రజాతీర్పు):** తెలంగాణను పట్టించుకోని మోదీ గద్దె దిగాలని, రాహుల్‌గాంధీని ప్రధాని చేసుకుని రాష్ట్రానికి నిధులు తెచ్చుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రం ధాన్యం కొనాలని కోరితే వినకుండా బండి సంజయ్, కిషన్‌రెడ్డి తమాషా చేస్తున్నారని, వడ్లు కొనకుంటే మీ సంగ తి చూస్తామని హెచ్చరించారు. మర్యాద తప్పితే పొలిమేరలు కూడా దాటనివ్వబోమన్నారు. కేసీఆర్ హయాంలో విధ్వం సం సృష్టిస్తే తాము రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం కోహెడ లో అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. 2,284 కోట్లతో 239 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కాంప్లెక్స్‌కు కూడా సీఎం భూమిపూజ

- మిగతా 2వ పేజీలో

# రేవంత్ గ్రేటర్ వ్యూహం

## ఎంఐఎంకు చెక్ పెట్టే యత్నం.. ఎంబీటీతో దోస్తీ కట్టి ఎన్నికలకు..




ఉమ్మడి అభ్యర్థులను రంగంలోకి దించాలని యోచన

యువతకు పెద్ద పీట వేయాలని నిర్ణయం

ముస్లిం సెంటిమెంట్‌ను తెరపైకి తెస్తున్న మజ్లిస్

-2లో

ఇప్పుడు అన్ని పార్టీల దృష్టి గ్రేటర్ ఎన్నికలపైనే ఉంది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా సిద్ధంగా ఉండాలని పార్టీలు తమదైన వ్యూహాలను రూపొందించుకుంటున్నాయి. హైదరాబాద్ అంటే ముందుగా గుర్తుకు వచ్చేది ఆల్ ఇండియా మజ్లిస్-ఏ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ పార్టీ. కొన్నేళ్లుగా పాతబస్తీలో పాతుకుపోయిన పార్టీ. ఓవైసీ కుటుంబం ఇక్కడ ఏం చెబితే అదే చెల్లుబాటు అవుతుంది. అయితే, ఈ ఆధిపత్యానికి చెక్ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది



# హిట్లర్ స్ఫూర్తితోనే హైడ్రా

మూడు వేల మంది విశ్రాంత సైనికులను ఇందుకోసం నియమించాం

అక్రమార్కులు చెరువుల వైపు చూడాలన్నా భయపడుతున్నారు

చైనా, జపాన్‌లతోనే మా పోటీ!

'హిందూ హడిల్' సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

# మరోసారి గ్యాస్ మంట

## గృహ వినియోగ సిలిండర్‌పై 29 పెంపు

న్యూఢిల్లీ: గృహ వినియోగ గ్యాస్ ధర మళ్లీ పెరిగింది. 14.2 కిలోల సిలిండర్‌పై ప్రభుత్వం రూ.29 పెంచేసింది. పెరిగిన ధర ఆదివారం నుంచే అమల్లోకి రానుంది. దేశ రాజధాని ఢిల్లీలో సిలిండర్ ధర రూ.913 నుంచి రూ.942కి చేరుకోనుంది. హోర్ముజ్ జలసంధి మూసివేత వల్ల ప్రపంచవ్యాప్తంగా గ్యాస్, ఇంధనం ధరలు పెరిగాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. భారత్‌లో మార్చి 7వ తేదీన

- మిగతా 2వ పేజీలో





# ఆర్థిక వృద్ధి పెంపునకు ఏం చేద్దాం?

## ఈఏసీ సభ్యులతో ప్రధాని మోదీ భేటీ

చేపట్టాల్సిన చర్యలపై చర్చ

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఆర్థిక సలహా మండలి(ఈఏసీ) సభ్యులతో సమావేశమయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో భారతదేశ ఆర్థిక వృద్ధిని మరింత పెంపొందించడానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. పశ్చిమాసియా సంఘర్షణ భారతదేశం, ప్రపంచంపై చూపే ప్రభావం పట్ల తమ అంచనాను ఈఏసీ సభ్యులు ఈ సందర్భంగా వెల్లడించారు. "ఈరోజు ఆర్థిక సలహా మండలి సమావేశానికి అధ్యక్షత

- మిగతా 2వ పేజీలో



# భారత్‌పై ఆంక్షలు విధిస్తే బూమరాంగే!

అలాంటి హెచ్చరికలు పనిచేయవు

ఆంక్షల బెదిరింపులతో భారత్‌ను లొంగదీసుకోలేరు

తేల్చిచెప్పిన రష్యా అధినేత పుతిన్

సెయింట్ పీటర్స్‌బర్గ్: మోదీ నాయకత్వం వహిస్తున్న భారతదేశంపై ఆంక్షలు విధించాలన్న ఆలోచన ఎవరికైనా ఉంటే వెంటనే మానుకోవాలని రష్యా అధినేత పుతిన్ హితవు పలికారు. ఆంక్షల బెదిరింపుల ద్వారా భారత సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తే తక్షణమే పెద్ద ఎదురుదెబ్బ(బూమరాంగ్) తగులుతుందని తేల్చి చెప్పారు. శుక్రవారం సెంటర్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో పుతిన్ ప్రసంగించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ ఎల్లప్పుడూ

- మిగతా 2వ పేజీలో

# మరోసారి గ్యాస్ మంట

(మొదటి పేజీ తరువాయి)

గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరను ఏకంగా రూ.60 చొప్పున పెంచారు. అయినప్పటికీ ప్రభుత్వ రంగ ఇంధన కంపెనీలకు నష్టాలు తప్పడం లేదని అధికారులు అంటున్నారు. ఒక్కో సిలిండర్‌పై రూ.703 చొప్పుయిన నష్టపోతున్నట్లు చెబుతున్నారు.

# రేవంత్ గ్రేటర్ వ్యూహం

హైదరాబాద్, జూన్ 06 (ప్రజాతీర్పు ప్రతినిధి)

ఎంఐఎం.. కాంగ్రెస్ పార్టీలు ఇప్పటి వరకైతే కలిసి ఉన్నట్లు కనిపిస్తున్నా.. వచ్చే గ్రేటర్ ఎన్నికల నాటికి సమీకరణలు మారనున్నట్లు సమాచారం. ఇందుకోసం మునుపెన్నడూ లేని విధంగా ఒక ఆసక్తికరమైన పొలిటికల్ ఈక్వేషన్ తెరపైకి తీసుకువస్తుంది. ఎంఐఎంను వారి సొంత గడ్డపైనే కట్టడి చేసేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ, స్థానిక మజ్లిస్ బచావో తెహ్రీక్‌తో చేతులు కలిపి ఉమ్మడి కూటమిగా బరిలోకి దిగే ప్రయత్నాలు చేస్తోంది.

### ఎంఐఎం కోటలు టార్గెట్

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈసారి పాతబస్తీని నామమాత్రంగా వదిలేయడానికి సిద్ధంగా లేదు. ఎంఐఎం వ్యతిరేక ఓటు బ్యాంకును చీల్చకుండా, పాతబస్తీ గల్లీల్లో బలమైన క్యాడర్ ఉన్న ఎంబీటీతో అధికారిక లేదా అనధికారిక అవగాహనకు వచ్చేందుకు కాంగ్రెస్ వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. బహదూర్‌పురా, యాకుత్‌పురా వంటి డివిజన్లలో ముస్లిం మైనారిటీ ఓటర్ల విభజనను నిరోధించి, ఉమ్మడి అభ్యర్థులను రంగంలోకి దించడం ద్వారా ఎంఐఎంకు చెక్ పెట్టాలని కాంగ్రెస్ స్థానిక నాయకత్వం భావిస్తోంది. పాతబస్తీలో ఎంఐఎంకు సైద్ధాంతికంగా, రాజకీయంగా గట్టి పోటీ ఇచ్చే ఏకైక స్థానిక శక్తి 'మజ్లిస్ బచావో తెహ్రీక్'. పలు డివిజన్లలో ఎంబీటీకి ఇరవై ముప్పై ఏళ్లుగా చెక్కుచెదరని వాలంటీర్ నెట్‌వర్క్ ఉంది. కాంగ్రెస్ పార్టీకి పాతబస్తీలో నాయకత్వం ఉన్నప్పటికీ, గల్లీ స్థాయి బూత్ మేనేజ్‌మెంట్ బలహీనంగా ఉండేది. ఇప్పుడు ఎంబీటీ నెట్‌వర్క్‌ను కాంగ్రెస్ తనతో కలుపుకోవడం ద్వారా, ఎంఐఎం కోటను సులభంగా టార్గెట్ చేయవచ్చునని భావిస్తోంది. మైనారిటీలలోని మతపరమైన సెంటిమెంట్ల కంటే, స్థానిక సమస్యలపై ఫోకస్ చేస్తే విజయం వరిస్తుందని అంచనా వేస్తోంది.

### యువతలో మార్పు..

ఇప్పటి వరకు పాతబస్తీ యువతకు ఎంఐఎం ఎం చెబితే అదే అన్నవిధంగా నడిచింది. దశాబ్దాలుగా కేవలం భావోద్వేగాలు, మతపరమైన సెంటిమెంట్ల ఆధారంగానే పాతబస్తీలో ఓటింగ్ జరుగుతూ వచ్చింది. కానీ, చదువుకున్న నేటి తరం యువత మా గల్లీ పరిస్థితి ఏంటి అని ప్రశ్నిస్తోంది. నిరంతరం పొంగిపొర్లే డ్రైనేజీలు, కలుషిత తాగునీటి సరఫరా, వర్షం వస్తే మునిగిపోయే రోడ్లు, ఉపాధి అవకాశాల లేమి వంటి మౌలిక సమస్యలపై యువతలో తీవ్ర అసంతృప్తి ఉంది. ఐటీ కారిడార్ ఉన్న హైటెక్ సిటీ అభివృద్ధిని, తమ పాతబస్తీ వెనుకబాటుతనాన్ని పోల్చి చూసుకుంటున్న యువత.. ఈసారి మార్పు వైపు మొగ్గు చూపే సంకేతాలు కనిపిస్తున్నాయి. వీటినే అస్త్రాలుగా చేసుకుని కాంగ్రెస్-ఎంబీటీ రంగంలోకి దిగాలని యోచిస్తున్నట్లు సమాచారం.

### తనదైన వ్యూహంలో ఎంఐఎం

పాతబస్తీపై పట్టును కోల్పోయేందుకు ఎంఐఎం ఎంత మాత్రం సిద్ధంగా లేదు. పార్టీకి బలమైన పునాది పాతబస్తీ. ఏడు నియోజకవర్గాల్లో ఒవైసీ బ్రదర్స్ చెప్పిన వారే ప్రజా ప్రతినిధులు. అయితే, కొన్ని చోట్ల అసంతృప్తి వ్యక్తమవుతున్న విషయాన్ని పార్టీ అధినేతలు గమనించకపోలేదు. దీంతో వచ్చే ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని.. స్థానిక సమస్యలపై ఫోకస్ చేయాలని భావిస్తోంది. అంతకంటే ముఖ్యంగా పాతబస్తీలో తాము లేకపోతే ముస్లింల అస్తిత్వం ప్రమాదంలో పడుతుందన్న సెంటిమెంట్‌ను బలంగా ఉపయోగించుకోవాని చూస్తోంది. ఎన్నికలకు సమయం ఉండటంతో ఇప్పుడు పాత బస్తీ రాజకీయం రంజుగా మారింది.

# ఆర్థిక వృద్ధి పెంపునకు ఏం చేద్దాం?

(మొదటి పేజీ తరువాయి)

వహించా. దేశ ఆర్థిక పరివర్తన, దీర్ఘకాలిక అభివృద్ధి ప్రాధాన్యతలకు సంబంధించిన అనేక అంశాలపై చర్చించాం. సంస్కరణల ప్రయాణానికి మరింత ఊపునివ్వడంతోపాటు సులభతర జీవనం, సులభతర వాణిజ్యంపై మా అభిప్రాయాలు పంచుకున్నాం"అంటూ ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. దేశ ఆర్థికాభ్రుద్ధిని పరుగులు పెట్టించడమే లక్ష్యంగా వివిధ ఆలోచనలు, చర్యలపై ఈఏసీ భేటీలో చర్చించారని అధికార వర్గాలు తెలిపాయి. సులభతర జీవనం, సులభతర వాణిజ్యాన్ని మరింత మెరుగుపర్చడమే ధ్యేయంగా పలు సంస్కరణలపైనా చర్చించినట్లు వెల్లడించాయి. ఈఏసీ అనేది కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రికి ఆర్థిక, సంబంధిత అంశాలపై సలహాలు ఇచ్చే ఒక స్వతంత్ర సంస్థ. ప్రస్తుతం ఈఏసీలో ఛైర్మన్, ముగ్గురు పూర్తికాల సభ్యులు, 11 మంది తాత్కాలిక సభ్యులు ఉన్నారు. ఎస్.మహేంద్ర దేవ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రధానమంత్రి సూచించిన ఆర్థిక లేదా ఇతర ఏ అంశాన్నైనా విశ్లేషించి, దానిపై ఆయనకు సలహా ఇవ్వడం, ఆర్థిక ప్రాముఖ్యత గల సమస్యలను పరిష్కరించి, వాటిపై ప్రధానమంత్రికి అభిప్రాయాలను సమర్పించడం ఈఏసీ బాధ్యత.

# భారత్‌పై ఆంక్షలు విధిస్తే బూమరాంగే!

(మొదటి పేజీ తరువాయి)

ఒక సార్వభౌమ దేశంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఆంక్షల బెదిరింపులతో భారత్‌ను లొంగదీసుకోలేరని పరోక్షంగా తేల్చిచెప్పారు. ప్రధాని మోదీతో తాను చాలాకాలంగా సన్నిహితంగా చర్చలు జరుపుతున్నానని తెలిపారు. అమెరికాలోకి ప్రవేశించకుండా మోదీపై గతంలో నిషేధం విధించారని గుర్తుచేశారు. ఆ విషయాన్ని మోదీ ఎప్పటికీ మర్చిపోలేరన్న సంగతి తనకు తెలుసని అన్నారు. మోదీ ఇప్పుడు ప్రధానమంత్రి అయ్యారు కాబట్టి ఆయనపై అన్ని ఆంక్షలను తొలగించారని పేర్కొన్నారు. తనకు తెలిసినంతవరకు అమెరికా, భారత్‌ల మధ్య సంబంధాలు విజయవంతంగా అభివృద్ధి చెందుతున్నాయని వెల్లడించారు. పుతిన్ ఇంకా ఏం చెప్పారంటే..

### ఆ స్వేచ్ఛ భారత్‌కు ఉంది

"భారత్ ఒక సార్వభౌమ దేశం. అత్యంత ఆధునికమైనవి, అనువైనవి, ఉత్తమ ధరకు లభించే ఆయుధాలను విదేశాల నుంచి కొనుగోలు చేసే స్వేచ్ఛ భారత్‌కు ఉంది. అందించేవిగా భావించే ఉత్పత్తులను ఎంచుకోవడానికి దానికి స్వేచ్ఛ ఉంది. ఎవరు ఏమనుకున్నప్పటికీ సొంత ప్రయోజనాల పరిరక్షణ విషయంలో భారత్ రాజీపడడం లేదు. ఎల్లప్పుడూ జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరిస్తోంది. నచ్చిన దేశం నుంచి ఆయుధాలు కొనుగోలు చేయడం భారత్ హక్కు. భారత్--రష్యా బంధం ఇతర భాగస్వాముల బంధం లాంటిది కాదు. భారత్‌తో రష్యా సహకారం కూడా రాజకీయ వాతావరణానికి లోబడి ఉండదు. మమ్మల్ని ఎవరూ శాసించలేరు. మాకు ఎవరూ ఆదేశాలు ఇవ్వలేరు. అలా చేయడానికి ఎవరూ ప్రయత్నించరు కూడా. మేము ఎల్లప్పుడూ సరైనదని భావించిన దానినే చేస్తాం. భారత్ వంటి విలువైన భాగస్వాములకు ఇచ్చిన హామీలకు ఎల్లప్పుడూ మేము కట్టుబడి ఉంటాం. భారత్, రష్యా స్నేహానికి పరస్పర విశ్వాసమే పునాది. భారతీయ మిత్రులతో మా సంబంధాలు ప్రత్యేకమైనవి. మేము కేవలం వాణిజ్యంపైనే దృష్టి పెట్టడం లేదు. కొనుగోలు, అమ్మకాలపైనే కాకుండా, ఉమ్మడి పరిశోధనలు, అభివృద్ధిపైనా దృష్టి పెట్టాం. బ్రహ్మోస్ మధ్యశ్రేణి క్షిపణి రూపకల్పనపై ఇరు దేశాల నిపుణులు కలిసి పని చేస్తున్నారు"అని పుతిన్ స్పష్టంచేశారు.

# కాలనాగులతో జాగ్రత్త

(మొదటి పేజీ తరువాయి)

చాటిచెప్పింది కూడా ముమ్మాటికీ కేసీఆరే అన్నారు.

### భవిష్యత్ కార్యాచరణ ఇదే

రాబోయే రోజుల్లో అభివృద్ధి చెందిన దేశాల మాదిరిగా 24 గంటల పాటు స్వచ్ఛమైన మంచినీటిని నిరంతరం సరఫరా చేయాలన్నదే తమ ప్రధాన విజన్ అని కేటీఆర్ ప్రకటించారు. ప్రజారవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, ఆ దిశగా పూర్తి స్థాయిలో ప్రయత్నం చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం ప్రవాస భారతీయులంతా తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన 'మై టా' అధ్యక్షుడు తిరుపతి, బీఆర్ఎస్ మలేషియా అధ్యక్షుడు మారుతి, బీఆర్ఎస్ ఎన్నారై కోఆర్డినేటర్ మహేష్ బిగాలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద్, శంబీపూర్ రాజు, రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగయ్య యాద వ్, పార్టీ సీనియర్ నాయకులు నంద్యాల దయాకర్‌రెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, పార్టీ జనరల్ సెక్రెటరీ గ్యాదరి బాలమల్లు, మాజీ ఎమ్మెల్యే కిషోర్, నాగేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కేటీఆర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### రాబోయే 25 ఏళ్లకు ప్రత్యేక విజన్

మలేషియా మాదిరే తెలంగాణలోనూ పామాయిల్ విప్లవం సాధించి, రైతన్నల వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్న ఏకైక ఉద్దేశంతో పామాయిల్ కోసం మలేషియా నుంచి విత్తనాలు, మొక్కలు తీసుకువచ్చి తెలంగాణలో నాటించిన అంశాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఫలితంగా ఈరోజు భారతదేశంలోనే అత్యధికంగా పామాయిల్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాల్లో ఒకటిగా తెలంగాణ నిలిచిందన్నారు. ఒకనాడు అణ్వాయుధాలు ఉన్నవాడు నాయకుడైతే, ఈరోజు విజ్ఞానం, ఆలోచన ఉన్నవాడే అగ్రస్థానంలో నిలబడుతున్నారన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రానికి ఎన్నారైల సేవలు కావాలని, తెలంగాణ అభివృద్ధికి వారి సూచనలు, భవిష్యత్తుకు ప్రవాసుల మద్దతు అవసరమని విజ్ఞప్తి చేశారు. 10 సంవత్సరాల పాటు వెనుకబడిన తెలంగాణను అగ్రస్థానంలో నిలిపిన కేసీఆర్‌కు, భారత రాష్ట్ర సమితికి వచ్చే 25 సంవత్సరాల కోసం, తెలంగాణ భవిష్యత్తు కోసం ఒక ప్రత్యేక విజన్ ఉందన్నారు.

# మోదీ దిగిపో..

(మొదటి పేజీ తరువాయి)



చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో విధ్వం సం చేస్తే తాము వికాసం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు అసూయ, పగ తమపై చూపండని.. కానీ ప్రజలపై కాదన్నారు. సమస్య లు వస్తే పారిపోమని.. నిలబడి కొట్లాడి పరిష్కరించుకుంటామని అన్నారు. ఫాంహౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడేందుకు సిద్ధమని వ్యాఖ్యానిం చారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెపుతామని హెచ్చరించారు. మోదీని చూపి భయపెట్టాలనుకుంటే తాము భయపడేవారం కాదన్నారు. ఈ నెల 15వ తేదీ తర్వాత వడ్లు కొనకుంటే మోదీ సర్కార్ సంగతి చూస్తామని హెచ్చరించారు. కేంద్రం నుంచి నిధులు ఎలా తెచ్చుకోవాలో తమకు తెలుసునని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేసి రాష్ట్రానికి నిధులు తెచ్చుకుంటామన్నారు. తెలంగాణ పంటలను కొనిపించడంతో పాటు, పాలమూ రు ప్రాజెక్టుకు జాతీయ హోదా, ఆర్ఆర్ఆర్‌కు పూర్తి అనుమతులు తెచ్చుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకరయ్య, నవీన్‌యాదవ్, కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ సి నారాయణరెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా..

రాష్ట్రంలో భూముల ధరలు పెరుగడంతో.. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెంది వ్యవసాయం కుంటుపడిందని సీఎం అన్నారు. హైదరాబాద్ నగరంలో 1.34 కోట్ల మంది నివసిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు హైదరాబాద్ చుట్టూ కూరగాయలు పండేవని చెప్పారు. నగర ఆహార అవసరాలను తీర్చడానికి మౌలిక వసతుల ఆధు నీకరణ అత్యంత అవసరమన్నారు. కేవలం వరి, జొన్న, పత్తి వంటి సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా పండ్లు, కూరగా యల ఉత్పత్తిని పెంచాలని, కందుకూరు ప్రాంతంలో పండే టమోటాల ఆధారంగా త్వరలోనే సాస్ తయారీ పరిశ్రమను ఏర్పా టు చేస్తామని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు 'గ్రీన్ ఛానల్' ద్వారా నిధులు విడుదల చేస్తామని, ఈ ఏడాది డిసెంబర్ నాటికే మార్కెట్ కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గడ్డిఅన్నారం నుంచి ఫ్రూట్ మార్కెట్‌ను కోహెడకు తరలించి రేకుల షెడ్లు వేస్తే అవి గాలి దుమా రానికి ఎగిరిపోయాయని అన్నారు. అప్పు డు ఎంపీగా ఉన్న తాను.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అంతర్జాతీయ స్థాయి లో మార్కెట్ నిర్మిస్తామని హామీ ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు అందరి అవసరాలు తీర్చేలా మార్కెట్ నిర్మాణం చేయబోతున్నామని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తో ఏటా రూ.8 వేల కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు.

### రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో మార్పులు..

ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు అవుటర్ రింగ్ రోడ్ (ట్రిపుల్ ఆర్) పరిధిలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి, అన్ని వసతులతో కూడిన సమీకృత ఆధునిక కార్యాలయ సముదాయాలను నిర్మిస్తు న్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రిజిస్ట్రేషన్ల ద్వారా రాష్ట్రానికి భారీగా వస్తున్న ఆదాయానికి అనుగుణంగా ప్రజలకు తాగునీరు, కూర్చునే స్థలం వంటి మెరుగైన వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.

### కారు కార్ఖానాలో పడింది..

రాష్ట్ర ప్రగతిని అడ్డుకోవాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ చూస్తున్నదంటూ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'బీఆర్ఎస్ అనే 'కారు' పూర్తిగా చెడిపోయి కార్ఖానాలో పడింది, దానికి ఎన్ని మరమ్మతులు చేసినా ఇక పనికిరాదు. కుర్చీ వేసుకు ని కూర్చొని పాలమూ-రంగారెడ్డి పూర్తి చేస్తానన్న కేసీఆర్ గెలిచాక పట్టించుకోలేదు. కాలుష్యం వెదజల్లే ఫార్మాసిటీ స్థానంలో మేం అంతర్జాతీయ స్థాయిలో 'భారత్ ఫ్యూచర్ సిటీ' నిర్మిస్తుంటే, అధికారంలోకి రాగానే దాన్ని రద్దు చేస్తామని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న ఆ అష్టదరిద్రులు కాళ్లలో కట్టెలు పెట్టినా, మూసీలో పడి దొర్లినా రీజనల్ రింగ్ రోడ్ , ఫ్యూచర్ సిటీ పనులు ఆగవు. ఇలాగే ప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో ఆ కారును తోయడానికి కూడా ఎవరూ దొరకరు,' అని హెచ్చరించారు. కాళేశ్వరంలో చుక్కనీరు ఎత్తిపోయకుండా లక్షల మెట్రిక్ టన్నుల పంట పండలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం నీళ్లు అనేవారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరానికి రూ.లక్ష కోట్లు వెచ్చిస్తే గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిన్నా, రికార్డు స్థాయిలో ధాన్యం పండించా మని.. వరి వేస్తే ఉరే అనే రోజులు పోయి, ప్రతి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని చెప్పారు. రైతులకు రూ. 20 వేల కోట్ల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు జారీ చేసి, 3.28 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.



# ప్రాజెక్టులు పూర్తయ్యే వరకు వెంటపడతాం

## ప్రస్తుతానికి పాదయాత్ర వాయిదా

### మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయ్యే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటపడతామని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. భారాస పాలనలో 90% పనులు పూర్తిచేశామని, మిగతా 10% పూర్తిచేయడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మహబూబ్‌నగర్‌లోని భారాస జిల్లా కార్యాలయంలో ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తాము పాదయాత్ర చేస్తామని ప్రకటించడంతోనే ముఖ్యమంత్రి కళ్లు తెరిచి ప్రాజెక్టుల బాట పట్టారని ఆక్షేపించారు. ఏడాదిలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం హామీ ఇచ్చినందున పాదయాత్రను రెండు నెలలు వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. భారాస హయాంలో ప్రాజెక్టు దాదాపు పూర్తయినా.. తుది మెరుగులు దిద్దడానికి సీఎంకు ఇంత కాలం పట్టిందని ఎద్దేవా చేశారు.

### ఇప్పుడు సీఎంకు టైం దొరికిందా: నిరంజన్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డికి రెండున్నరేళ్ల తర్వాత పాలమూరు ప్రాజెక్టుల సందర్శనకు ఇప్పుడు సమయం దొరికిందా అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిరంజన్‌రెడ్డితో పాటు భారాస ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడారు. తెలంగాణకు శాశ్వత ద్రోహి.. పాలమూరుకు చారిత్రక ద్రోహి కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు.

# హిట్లర్ స్ఫూర్తి హైడ్రాతోనే

## 3 వేల మంది విశ్రాంత సైనికులను ఇందుకోసం నియమించాం

### 'హిందూ హడిల్' సదస్సులో సీఎం రేవంత్

బెంగళూరు: తెలంగాణను భారతదేశంలోని రాష్ట్రాలతో కాకుండా చైనా, జపాన్, దక్షిణ కొరియా దేశాలతో పోటీపడేలా అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. చైనా ప్లస్ వన్(౦1) నినాదంతో ప్రపంచ దేశాలకు ప్రత్యామ్నాయంగా మార్చే వ్యవస్థలు రాష్ట్రంలో ఒక్కొక్కటిగా కార్యరూపం దాలుస్తున్నాయన్నారు. శనివారం బెంగళూరులో ఆంగ్ల పత్రిక హిందూ నేతృత్వంలో నిర్వహించిన 'హిందూ హడిల్?' సదస్సులో 'ప్రజలచే, ప్రజల కోసం: తెలంగాణకు సుపరిపాలన' అంశంపై ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతి, పాలనావ్యవస్థలు, భవిష్యత్తు కార్యాచరణను వివరించారు. త్వరలో చైనా సందర్శించి అక్కడ విజయవంతమైన పాలన, పారిశ్రామిక, విద్యా వ్యవస్థలపై అవగాహన పెంచుకుంటానన్నారు. హిందూ పత్రిక గ్రూప్ ఆఫ్ డైరెక్టర్లలో ఒకరైన ఎన్.రామ్‌తో ముఖ్యమంత్రి సంభాషించిన అంశాలిలా ఉన్నాయి..

### హైడ్రాకు స్ఫూర్తి ఆయనే..

దేశమంతా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హైడ్రా డ్రైవ్ గురించే చర్చిస్తోంది. హిట్లర్ స్ఫూర్తితో హైడ్రా ఏర్పాటైంది. హైడ్రా హిట్లర్‌కు ఇష్టమైన పదం. పేదలెవరైనా చెరువులను ఆక్రమిస్తే అర్థం చేసుకోవచ్చు. పేరు, డబ్బున్నవాళ్లు యథేచ్ఛగా ఆక్రమిస్తుంటే నియంత్రించేందుకే హైడ్రా డ్రైవ్ ప్రారంభించాం. ఇందుకోసం 3 వేల మంది విశ్రాంత సైనికులను నియమించాం. ఈ రోజు చెరువుల వైపు చూడాలన్నాఅక్రమార్కులు భయపడే పరిస్థితి ఉంది.

### 2034 నాటికి ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ

దేశంలో వేగంగా ప్రగతి సాధిస్తున్న తెలంగాణను 2034 నాటికి ఒక ట్రిలియన్ స్థాయి ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం. ఇందుకు సమగ్ర ప్రణాళిక మా వద్ద ఉంది. 160 కి.మీ.ల ఔటర్ రింగ్‌రోడ్డు పరిధిని క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ), ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతాన్ని ప్యూర్ (పెరి అర్బన్ రీజియన్), ఆర్ఆర్ఆర్ వెలుపలి ప్రాంతాన్ని రేర్ (రూరల్ అగ్రికల్చర్ రీజియన్)గా మలిచాం. గతేడాది నిర్వహించిన ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సులో పాలనావిధానాన్ని ప్రకటించాం. క్యూర్‌లో సేవలు, ఉత్పాదకతతో పాటు నెట్‌జీరో సిటీ నిర్మాణం చేపడుతున్నాం. ఈ పరిధిలో విద్యుత్తు వాహనాల వాడకాన్ని ప్రోత్సహిస్తూ ఈ వాహనాలపై పన్నులు ఎత్తివేశాం. ఈ కారణంగా ఏటా రూ.2 వేల కోట్ల నష్టం వస్తున్నా భవిష్యత్తు తరాల కోసం పెట్టుబడిగా భావిస్తున్నాం. ప్యూర్ పరిధిలో ఉత్పాదకతను పెంచేందుకు 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం, 500 ఫార్చున్ కంపెనీల ఏర్పాటుకు పెట్టుబడులు ఆహ్వానించాం. తెలంగాణ ల్యాండ్ లాక్డ్ రాష్ట్రం కావటంతో ప్రధాని నరేంద్రమోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి తెలంగాణ నుంచి మచిలీపట్నం ఓడరేవుకు అనుసంధానంగా 12 వరుసల రహదారి నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం.

### అధికారులతో సమన్వయం

'అధికారులు చాలా తెలివైనోళ్లు. నా వద్ద అన్నింటికీ 'ఎస్ సార్' అనే బదులిస్తారు. వారితో నేరుగా నా అభిప్రాయం చెప్పకుండా సమస్య గురించి చర్చించి పరిష్కారమడుగుతా. ముందుగా నా అభిప్రాయం చెబితే దానిని తిరస్కరించలేక అదే సరైదని చెబుతుంటారు. మమ్మల్ని సంతోష పెట్టే అధికార వ్యవస్థ కంటే సమస్యకు పరిష్కారం చూపే వ్యవస్థ అవసరం. నేను ప్రజల సమస్యలను పత్రికల కథనాల ద్వారా తెలుసుకుంటా. వాటిపై అధికారులతో చర్చిస్తా. నాపై వ్యతిరేక కథనాలు వచ్చినా ఆక్షేపించను.

### కుల వివక్షపై పోరు..

కొన్ని ప్రాంతాల్లో కుల వివక్ష కొనసాగుతోంది. దీనిని నిర్మూలించేందుకు అందరూ కలిసి చదువుకోవాలని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేశాం. దేశంలో 1931 తర్వాత కులగణన చేపట్టలేదు. తెలంగాణలో ఈ ప్రక్రియ విజయవంతంగా ముగించాం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేశాం. గుజరాత్‌లో ఇంకా అమలు చేయలేదు. విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రీ స్కూళ్లు ప్రారంభించాం. 12 వేల ప్రైవేటు పాఠశాలల్లో 35 లక్షల మంది చదువుతుంటే 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మందే ఉన్నారు. ఎంఏ, పీహెచ్‌డీ స్థాయి విద్యార్హతలున్న ఉపాధ్యాయుల సేవలు సద్వినియోగం చేసుకునేందుకు పిల్లల ప్రవేశాలు పెంచాలని ప్రభుత్వమే రవాణా సౌకర్యం, అల్పాహార, మధ్యాహ్న భోజనం ఇస్తోంది'అని చెప్పారు.

### అదే నా సమస్య

'నాకు రాజకీయ స్నేహితులు తప్ప వేరెవరూ లేరు. వారితోనే సమయం గడపాలి. ఇతర వ్యాపకాలు కూడా లేకపోవటంతో రోజుకు 16-18 గంటల పాటు పని చేస్తుంటా. నేను మెస్సీ అభిమానిని. యువతలో క్రీడా స్ఫూర్తి పెంచేందుకు మెస్సీని ఆహ్వానించి ఓ కార్యక్రమం ఏర్పాటు చేశా' అని రేవంత్‌రెడ్డి వివరించారు.

# విద్యార్థులు స్వీయ రక్షణ అలవరచుకోవాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ పుల్కం రాజు.
- కరాటే శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్టుల ప్రదానం

**(పాష సయ్యద్ ప్రజాతీర్పు వేములవాడ) జూన్ 6**



విద్యార్థులు చదువుతో పాటు స్వీయ రక్షణ అలవర్చుకోవాలని వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ పుల్కం రాజు అన్నారు. పట్టణంలోని శనివారం మహా లింగేశ్వర గార్డెన్‌లో శనివారం ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో చీఫ్ ఎగ్జామినర్, సీనియర్ మాస్టర్ అబ్దుల్ మన్నన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేసవి శిక్షణ పూర్తి చేసుకుని తదుపరి స్థాయికి అర్హత సాధించిన విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ధైర్యసాహసాలను పెంపొందిస్తాయని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో శారీరక దృఢత్వం, స్వీయ రక్షణ నైపుణ్యాలు కూడా ఎంతో అవసరమన్నారు. తదుపరి బెల్ట్ స్థాయికి చేరుకున్న విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రతిభ కనబర్చి వేములవాడకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువత క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆసక్తి పెంచుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవధూత రజినీకాంత్, కో-ఆప్షన్ సభ్యుడు పీర్ మహమ్మద్, సిపిఐ పార్టీ నాయకులు గుంటి వేణు, కరాటే శిక్షకులు లోలోపు రాజు, దండుగుల శంకర్, పి.భాస్కర్, బి.శ్యామ్‌కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## ఆర్మీలో అగ్నివీర్‌గా ఎంపికైన అరవింద్‌ను అభినందించిన ఎమ్మెల్యే రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సిఆర్కే ప్రజా తీర్పు భైంసా) జూన్ 06**

నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని దేగాం గ్రామానికి చెందిన గంగాధరోల్ల అరవింద్ భారత ఆర్మీలో 'అగ్నివీర్'గా ఎంపికైన సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ ఆయనను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిరం సుష్మ రెడ్డి, వార్డ్ మెంబర్ పాతర్ల నరేష్ ముదిరాజ్,పోల్కం సాయినాథ్ ముదిరాజ్,చంద్రకాంత్ పటేల్, అమెడలింగం పాల్గొన్నారు. అరవింద్ పట్టుదల, క్రమశిక్షణతో ఆర్మీలో ఉద్యోగం సాధించి దేగాం గ్రామానికి కీర్తిని తీసుకురావడం, అభినందనీయమని, ఎమ్మెల్యేపేర్కొన్నారు. ఈ విజయం గ్రామయువతకు, స్ఫూర్తిదాయకమని భవిష్యత్తులో దేశ సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలోగ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.



## జిల్లా అదనపు కలెక్టర్ అడ్మిన్ చంద్రయ్యతో కలిసి అమృత 2.0 పనులను పరిశీలించిన చైర్ పర్సన్

**(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 6**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి, ఆదేశాల మేరకు బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని అమృత్‌బి2బీా పనులను జిల్లా అదనపు కలెక్టర్ మున్సిపల్ అడ్మిన్ చంద్రయ్య,తో కలిసి పరిశీలించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి దావ స్వాతి రమేష్ బాబు, ఈ సందర్బంగా అమృత్ 2.0 పథకంకు సంబందించిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులకు పనులను వేగవంతంగా పూర్తి చేసి 4నెలల లోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైల్వే స్టేషన్ ఏరియాలోని ఫిల్టర్ బెడ్ ను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతగా పూర్తి చేయాలి


### అదనపు కలెక్టర్ రాజాగౌడ్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 6.**

ప్రజాపాలన -- ప్రగతిపాలన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. సమావేశంలో జగిత్యాల డిఎస్పీ పురుషోత్తం రెడ్డి, జగిత్యాల రూరల్ తహసీల్దార్, ఎంపిడివో, సర్పంచ్ తో కలిసి పాల్గొన్న అదనపు కలెక్టర్, ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అలాగే గ్రామ పరిధిలోని మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర అంశాలపై ప్రజలతో చర్చించి, అందిన వినతులు మరియు ఫిర్యాదులను సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతో స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించడమే గ్రామ సభల ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ జగిత్యాల జిల్లా కార్యదర్శిగా సుధవేణి మహేష్ గౌడ్ నియామకం

**కోరుట్ల జూన్ 06 (ప్రజాతీర్పు )**



భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జగిత్యాల జిల్లా కార్యదర్శిగా సీనియర్ నాయకుడు సుధవేణి మహేష్ గౌడ్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఆదేశానుసారం జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అనూప్ రావు, రాష్ట్ర నాయకుడు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ కలిసి సుధవేణి మహేష్ గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సుధవేణి మహేష్ గౌడ్ జిల్లా వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నియామకంపై స్పందించిన సుధవేణి మహేష్ గౌడ్, తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన ఎంపీ ధర్మపురి అరవింద్‌కు, జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబుకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అనూప్ రావుకు, రాష్ట్ర ఓబీసీ నాయకుడు రుద్ర శ్రీనివాస్‌కు, పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణకు, అలాగే తనకు ఎల్లప్పుడూ అండగా నిలిచిన బీజేపీ, బీజేవైఎం నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపల్లి సాగర్, ఎర్ర రాజేందర్, మ్యాకల గణేష్, గిన్నెల శ్రీకాంత్, రాగంశెట్టి సాయి, అందుర్తి రమేష్, నారవేణి విజయ్, బల్క ప్రేమ్ సాగర్, మండల నాయకులు అంబల్ల సుదర్శన్, సంకు నరేందర్, బొలిశెట్టి రాజేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజాతీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 6**

మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని లిరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను అదేశించారు. శనివారం,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకుఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ బి హరి సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరయ్యారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల నుంచి తూకం వేసిన వడ్లు వెనువెంటనే లారీల్లో మిల్లులు,గోదాములకు తరలించాలన్నారు. రెండు మూడు రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యే విధంగా చూడాలని సూచించారు. జూన్ 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం జిల్లాల్లోని అన్ని బస్సులు ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని సూచించారు. మహిళలకు మార్గమధ్యలో భోజనాలు, తాగు నీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈఓ శిరీష, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ యాదగిరి, డీఏవో శ్రీధర్ రెడ్డి, డిఎం సివిల్ సప్లై శ్రీధర్ రెడ్డి, డిఎస్ఓ మోహన్ బాబు,డిఎంహెచ్ఓ వెంకట రమణ, ఆర్డిఓ వేణుమాధవ్, డీఈవో అశోక్, డిఐఇఓ సులోచన రాణి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు,



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 6**

శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం అంబేద్కర్ రడగంబాల బస్తీలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రజలకు మహిళల భద్రత, సైబర్ నేరాలు, గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు మరియు రోడ్డు భద్రత అంశాలపై అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ చంద్రయ్యా, సీఐ బెల్లంపల్లి రూరల్ సిహెచ్ హానోక్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఛైర్ పర్సన్,స్థానిక కౌన్సిలర్, వార్డు పెద్దలు మరియు బెల్లంపల్లి 2 టౌన్ ఎస్సై హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజలకు మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, సైబర్ మోసాల నుండి రక్షణ పొందే మార్గాలు, గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగతంగా మరియు సమాజానికి కలిగే నష్టాలు, అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ



## సూర్యాపేట రూరల్ గ్రామాల్లో మహిళల భద్రతా, భరోసా సెంటర్

- అవగాహన కల్పించిన జిల్లా పోలీస్ భరోసా టీం
- కెసారం, కాసరబాద గ్రామాల్లో భరోసా టీం అవగాహన సదస్సు

**(యాతాకుల మధుసూదన్ , ప్రజాతీర్పు సూర్యాపేట రూరల్ ) జూన్ 6**

సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల ప్రకారం ప్రజా పాలనా-ప్రగతి ప్రణాళిక (90 రోజుల ప్రణాళిక) లో బాగంగా సూర్యాపేట రూరల్ పరిధి కెసారం, కాసరబాద గ్రామాల్లో సూర్యాపేట జిల్లా పోలీస్ భరోసా టీం సిబ్బంది మహిళా భద్రత, లింగ వివక్షత, బాల్య వివాహాలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.నేటి కాలంలో నేరాల అదుపులో అందరు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వారు పేర్కొన్నారు. లింగ వివక్షత చూపించకుండా పిల్లల పెంపకం వుండాలని, తల్లి తండ్రులు తమ పిల్లల పట్ల బాధ్యతయుతంగా మెలగాలని మరియువారిని కనిపెట్టుకొని వుండాలనిసూచించారు. పోక్సో చట్టాల గురించి వివరించారు. వేదింపులకు గురైన బాలలకు, మహిళలకు బరోసా సెంటర్ అండగా ఉంటుంది, దీని ద్వారా నైతిక ధైర్యం, మానసిక బలం బాధితులకు కలగజేస్తున్నము అన్నారు. బాల్య వివాహంల నిర్మూలన గురించి, సైబర్ నేరాలు, మానవ అక్రమ రావణ మరియు మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లు తెలిసిన వెంటనే పోలీసు వారికి సమాచారమివ్వాలని, సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు. మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా పోలీస్ వారికి సమాచార అందించాలని సూచించారు. భరోసా సెంటర్ మరియు విధులు గురించి, మహిళలకు మరియు పిల్లలకు భరోసా సెంటర్ కల్పిస్తున్న సదుపాయాలు గురించి, ఫోక్స చట్టం గురించి ప్రజలకు వివరించారు. అలాగే 100, 1098, 1930, 181 హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగం, లింగ సమానత్వం, లింగ సున్నితత్వం, పోక్సో చట్టం కింద నేరాలకు విధించే శిక్షల గురించి వివరించారు.ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో భరోసా సెంటర్ సిబ్బంది, స్థానిక సర్పంచ్ లు, రెవెన్యూ, పంచాయితీ రాజ్ అధికారులు, గ్రామ పెద్దలు, పౌరులు పాల్గొన్నారు.

## బ్రెయిన్‌స్ట్రోక్‌తో బెటాలియన్ కానిస్టేబుల్ మృతి

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 6(ప్రజా తీర్పు )**



సత్తుపల్లి సమీపంలోని గంగారంలోని 15వ పోలీస్ బెటాలియన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న తాటి నాగార్జున(39) బ్రెయిన్ స్ట్రోక్ తో శనివారం మృతి చెందారు. అశ్వారావుపేట మండలం భీమునిగూడెం గ్రామానికి చెందిన నాగార్జున ఈ నెల 2న విధుల్లో ఉండగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే తోటి సిబ్బంది ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

- జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య

**(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 6**



పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, ఎ పి ఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, అధికారులతో కలిసి హాజరై స్వచ్ఛ గ్రామం- సురక్షిత జలవాయు పథకంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్రత్యామ్నాయమైన పర్యావరణహిత వస్తువులను వినియోగించడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవాలని తెలిపారు. చెట్లు నాటడమే కాకుండా నీటిని పొదుపుగా వినియోగించాలని, ప్రతి వర్షపు నీటి బొట్టును భూమిలో ఇంకేలా కృషి చేయాలని, ప్లాస్టిక్ కవర్లు, సంచులు, బాటిళ్లు వినియోగించడం వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా పొడి, తడి, శానిటరీ, ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలుగా వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పవచ్చని, కాలువల శుభ్రత, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. రైతులు శాస్త్రీయ పద్ధతిలో సేంద్రియ వ్యవసాయ సాగు చేయాలని, ఒకే రకమైన పంట కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఆధునిక సాగు పద్ధతులను అనుసరించాలని తెలిపారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రాముఖ్యత, ఓటరు జాబితా నవీకరణలో ప్రజల భాగస్వామ్యం అవసరాన్ని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# వీర యోధుడు చత్రపతి శివాజీ యువతకు ఆదర్శం..

- ధర్మపురి నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులన్ని పూర్తి చేయిస్తా
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- కొత్తపేటలో చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ



**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు ఎండపల్లి) జూన్ 06 :**

చత్రపతి శివాజీ వీర యోధుడని నేటితరం యువత శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని మంత్రి అడ్లూరి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ గ్రామంలో చత్రపతి విగ్రహ నిర్మాణం చేపట్టడం అభినందనీయమని, విగ్రహ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ధర్మపురి నియోజకవర్గం లోని సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి కృషి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. మేడారం రిజర్వాయర్ నుండి కొత్తపేట వరకు 11 గ్రామాలకు ఉపయోగపడే సాగునీటి పనులు త్వరలోనే పూర్తి చేయిస్తానని, ముంజంపల్లి మారేడుపల్లి గ్రామాలకు సాగునీటిని అందించే 11ఎల్ కాలువ పనులు సైతం పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. పత్తిపాక రిజర్వాయర్, అక్కపల్లి ఎత్తిపోతల పథకంతో పాటు రోళ్ళ వాగు ప్రాజెక్టు పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సాగునీటిని అందించాలని ఇటీవల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి విన్నవించినట్లు మంత్రి వెల్లడించారు. కొత్తపేట గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సంగ రమేష్ యాదవ్, ఎండపల్లి ఫ్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి, నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, తాటిపర్తి శైలేందర్ రెడ్డి, కందికట్ల రాజేశం, రావు సుగ్రీవ రావు, ఎలుక రాజు యాదవ్, ఉప సర్పంచ్ క్రాంతి కుమార్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు, ఏఎంసి డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, జంగ మహేందర్ యాదవ్, బెద్దల ప్రవీణ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, గాజుల విజయ్, బిజెపి నాయకులు కొమ్ము రాంబాబు యాదవ్, మామిడిపెల్లి ప్రసాద్, గోపినవేని గంగాచలం యాదవ్, తిరుమల ప్రమోద్ గౌడ్, మంచికట్ల రవి, దుర్గం రమేష్, బుద్దే బాపు, కుశనపల్లి నరేష్, దర్శనాల మహేందర్, మామిడిపల్లి రమేష్, దాసరి మల్లేశం, గ్రామ శివాజీ విగ్రహ నిర్మాణ సమితి అధ్యక్షుడు రావు హనుమంతరావు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు

**కురవి జూన్ 06 (ప్రజా తీర్పు)**

కురవి మండలం లోని సూధనపల్లి గ్రామ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు ఎండ తీవ్రత దృష్ట్యా డోర్నకల్ నియోజకవర్గ కురవి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పని ప్రదేశంలోకి వెళ్లి ఐదు వందల మజ్జిగ (ప్యాకేట్స్) పంపిణీ చేశారు. ఉపాధి హామీ కూలీలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు చాగంటి సందీప్,కురవి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆవిరె మోహన్ రావు, సూదనపల్లి గ్రామ సర్పంచ్ నీలం వెంకన్న, సూదనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాండ్ల సతీష్,కురవి మండల యూత్ అధ్యక్షులు డాక్టర్.దడిగల శరత్ కూమార్, కురవి ఆలయ ధర్మకర్త వెంపటి శ్రీను,కురవి మండల యూత్ ఉపాధ్యక్షులు,సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కొర్ని అనిల్,మోదుగుల గూడెం గ్రామ యూత్ ఉపాధ్యక్షులు కందిపాటి వీరన్న, గ్రామ వార్డు సభ్యులు లింగన్న ,శ్రీను,చందు, రవి, గంగాధర్,రాజు, షేక్ షరీప్,పాషా,ఉల్లోజి ఉపేందర్,అడుదల సాగర్,కొమ్ము ఎల్లయ్య,సాయి, గ్రామ కార్యదర్శి, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్న,గ్రామ సిబ్బంది,కందికొండ కాంగ్రెస్ నాయకులు బత్తుల వీరన్న,తోట మహేష్,సూదనపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జూన్ 06 :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామ కూడలి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన చర్లపల్లి గ్రామానికి చెందిన పత్తిపాక మునిలత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు , మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ మద్దుల గోపాల్ రెడ్డి, తాటిపర్తి శైలేందర్ రెడ్డిలు పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి తక్షణ సాయంగా మద్దుల గోపాల్ రెడ్డి రూ.5000, తాటిపర్తి శైలేందర్ రెడ్డి రూ.2000 అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, కందికట్ల రాజేశం, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సంగ రమేష్ యాదవ్, పాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి, చర్లపల్లి గ్రామ సర్పంచ్ పడిదం లావణ్య -మొగిలి, నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ , గాజుల విజయ్, బెద్దల ప్రవీణ్, మన్నె జితేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పక్షుల సంరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

### పారుపల్లి పెద్ద చెరువు వద్ద బర్డ్ వాక్, అవగాహన కార్యక్రమం

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 6 :**

వన్యప్రాణులు, పక్షుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శనివారం ముత్తారం (మంథని) మండలంలోని పారుపల్లి గ్రామ పరిధిలోని పెద్ద చెరువు వద్ద అటవీ శాఖ ఆధ్వర్యంలో "బర్డ్ వాక్స్ అండ్ వైల్డ్ లైఫ్ అవేర్‌నెస్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, యువతతో కలిసి చెరువు పరిసర ప్రాంతాల్లో బర్డ్ వాచింగ్ నిర్వహించి, వివిధ రకాల పక్షులు, వన్యప్రాణుల గురించి అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో వినయ్ నాయక్ మాట్లాడుతూ జీవ వైవిధ్య పరిరక్షణ ద్వారానే ప్రకృతి సమతుల్యత సాధ్యమవుతుందని అన్నారు. పక్షులు, వన్యప్రాణులు పర్యావరణ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. అడవులు, చెరువులు, సహజ వనరులను కాపాడేందుకు ప్రజలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రకృతి సంపదను సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా ట్రెక్కింగ్, పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పారుపల్లి గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రకృతి సంపద పరిరక్షణకు ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి జె. తిరుపతి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎస్.కే. నహీదా పర్వీన్, ఎస్.డి. రహమతుల్లా, ఎం. అమీర?్దీన్, ఫారెస్ట్ బీట్ అధికారులు ఎస్. మేఘరాజ్, టి. రామ్‌సింగ్, ఎ. మాధురి, పి. రంజిత, బయాలజిస్ట్ చంద్రకాంత్, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, యువతతో కలిపి 48 మంది పాల్గొన్నారు.

## సంస్కార భారతి సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా బండోజు నరసింహ చారి

### కార్యదర్శిగా దుబ్బాక తిరుమలేష్ నియామకం

**సిద్దిపేట, జూన్ 6:(ప్రజా తీర్పు ప్రతినిధి ):**

సంస్కార భారతి సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా బండోజు నరసింహ చారి, కార్యదర్శిగా దుబ్బాక తిరుమలేష్ నియామకం అయ్యరు. సిద్దిపేట లో మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఉమా సురేషన్ రెడ్డి ఇంట్లో సంస్కార భారతి సిద్దిపేట జిల్లా శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సంస్కార భారతి తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి జబల్పూర్ నిరంజన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా సంస్కార భారతీ అధ్యక్షులుగా బండోజు నరసింహ చారి , కార్యదర్శిగా దుబ్బాక తిరుమలేశ్ లను నియమించారు. సంస్కార భారతిని మరింత విస్తరించి , కళల మాధ్యమంగా భారత దేశ సామాజిక సమరసతకు పనిచేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తెలియజేశారు.

### బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శికీ

## సన్మానం చేసిన మాజీ ఎమ్మెల్యే రెడ్డిగారి విట్టల్ రెడ్డి

**(కపిల్ వాగ్మారే సిఆర్కెప్రజా తీర్పు బైంసా) జూన్ 06**

నిర్మల్ జిల్లా బైంసా మండలం దేగాం గ్రామపంచాయతీలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గావిధులు నిర్వహించిన కారగిరి భోజన్నకు మాజీ ఎమ్మెల్యే రెడ్డివిట్టల్ రెడ్డి బదిలీపై వెళ్తున్న సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి మాట్లాడుతూ, దేగాం గ్రామంలో గత ఏడు సంవత్సరాలుగా,పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన కారగిరి భోజన్న, గ్రామ ప్రజలతో మమేకమై విధి నిర్వహణ పట్ల బాధ్యతగా నిర్వహించి. గ్రామ ప్రజలకు ప్రభుత్వం అందించిన, సంక్షేమ పథకాలు,మరియు గ్రామా అభివృద్ధికి,అవసరమైన



ధ్రువపత్రాలు మంజూరు చేయించడంలో అలాగే గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత పైన ప్రత్యేకంగా, దృష్టి సారించి ఎటువంటి సమస్యలు లేకుండా, అంకితభావంతో గ్రామ పంచాయతీలో విధులు నిర్వహించి, కుంటాల మండలం లోని అందకూర్ గ్రామపంచాయతీకి బదిలీపై వెళ్తున్న శుభ సందర్భంగా, శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది. అనంతరం,కుంటాల మండలం లోని అంతర్నీ గ్రామపంచాయతీ కార్యదర్శిగా నిర్వహించి,బదిలీపై దేగాం గ్రామపంచాయతీకి నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయ్ పంచాయతీ కార్యదర్శికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హోల్ హమాలి కార్మికులకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- కుమ్మరి కుంట్ల నాగన్న
- హోల్ హమాలీ సంఘం జిల్లా కార్యదర్శి

**(పగడాల రామారావు. ప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి )జూన్ 6**

బయ్యారం స్థానిక మండల కేంద్రంలో హోల్ హమాలి మండల కమిటీ సమావేశం శనివారం వెన్ను మోహన్ అధ్యక్షతన నిర్వహించడం, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హోల్ హమాలీ సంఘం మహబూబాబాద్.జిల్లా కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అమాలి కార్మికులకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని శ్రీఅమాలి కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, 50 సంవత్సరాలు దాటిన ప్రతి హమాలి కార్మికుడికి నెలకు 6000 చొప్పున పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రతి హమాలీ కార్మికులకు 10 లక్షల ఇన్సూరెన్స్ ప్రభుత్వం చేయించాలని పనిచేస్తున్న సందర్భంలో కార్మికుడు మరణిస్తే ప్రభుత్వము 25 లక్షల ఎక్స గ్రేసియా ఇవ్వాలని ,మట్టి ఖర్చుల కింద 50 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇప్పటికీ రెండున్నర సంవత్సరాలైనా అమాలి కార్మికులకి ఇచ్చిన హామీలను అసెంబ్లీలో చర్చించకుండా కాలయాపన చేస్తున్నారు ఇప్పటికే అనేకసార్లు హమాలీ కార్మికులు ధర్నాలు రాస్తారోకులు, తాసిల్దార్ కార్యాలయం ముందు జిల్లా కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అయినా కానీ హమాలి కార్మికులకి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తా ఉన్నది ఇప్పటికైనా తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల రేపు రాబోయే కాలంలో ఈ రాష్ట్రంలో కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఈ ప్రభుత్వంపై ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటి మండల కన్వీనర్ వల్లాలవెంకన్న, కార్మికులు డి పెంటయ్య., రామ్ రెడ్డి లక్ష్మీపతి వేణు సురేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత విద్య సద్వినియోగం చేసుకోవాలి

**ఎల్లారెడ్డిపేట జూన్ 6 (ప్రజా తీర్పు)**

ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవతరగతి పూర్తి చేసిన విద్యార్థులను తల్లిదండ్రులు కళాశాలలో చేర్పించాలని, ప్రభుత్వం ఉచిత మెరుగైన విద్యను అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి తెలిపారు. జూన్ 06 న ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి మాట్లాడుతూ.... కళాశాలలో విశాలమైన తరగతి గదులున్నాయనీ, ఆర్.ఒ మినరల్ వాటర్ సౌకర్యం కలదనీ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన చేస్తున్నారనీ, ఉచిత పుస్తకాలు పంపిణీతో డిజిటల్ బోర్డులద్వారా సి.సి పర్యవేక్షణలో, ఆధునాతన సైన్స్ పరికరాలతో మెరుగైన విద్య అందిస్తున్నామనీ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధవహిస్తామనీ, ఎస్సీ,ఎస్టీ, బి.సి, ఈ.బి.సి, మైనారిటీ స్కాలర్షిప్ సౌకర్యం కలదనీ, విశాలమైన క్రీడా ప్రాంగణం కలదనీ, జాతీయ స్థాయిలో ప్రముఖ కోచింగ్ సంస్థలైన ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా( జె.ఇ.ఇ) మొదలగు పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహించబడుతున్నాయనీ, హాజరుకై ముఖ గుర్తింపు (ఎఫ్.ఆర్.ఎస్) ఉంటుందనీ ఎన్.ఎస్.ఎస్ ,సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు యోగా, మెడిటేషన్,టెలీమానస్, ఆంటీ డ్రగ్, ఒత్తిడి తగ్గించడానికి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ నిర్వహించబడుతాయనీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన వారికి బిటెక్, ఫార్మసీలలో ఉచిత విద్య అందించబడుతుందనీ కళాశాలలో విద్యార్థులు చేరాలని సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు. గతవారం నుండి అధ్యాపకులు కరపత్రాలు పంచుతూ కళాశాలలో చేరాలని ఇంటింటి ప్రచారం చేస్తున్నారన్నారు. శనివారం వెంకటాపురం, సింగారం, దుమాల, బొప్పాపురం, సముద్రలింగాపురం గ్రామాల్లో ప్రచారం చేశారని తెలిపారు. అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత ,నీరటి విష్ణు ప్రసాద్, జ్యాతోతు శ్రీనివాస్, గజ్జెల గంగాధర్, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య, అగోలం గౌతమీ , బోధనేతర సిబ్బంది కనిమేని దేవేందర్, షాహినా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



## టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి కొండ్లెపు అర్జున్‌కు సన్మానం

**కోరుట్ల జూన్ 06 (ప్రజాతీర్పు)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకమైన కొండ్లెపు అర్జున్ (మోచి)కి వెంకటాపూర్ గ్రామపంచాయతీలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొండ్లెపు అర్జున్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, అర్జున్‌కు రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు రావడం గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ఆయన మరింత కృషి చేసి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన కొండ్లెపు అర్జున్, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాల సాధనకు, ఎస్సీ వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రూపిక సారమ్మ కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి

**చెన్నారావుపేట, జూన్ 6, (ప్రజా తీర్పు ప్రతినిధి)**

చెన్నారావుపేట మండలం ఎల్లయ్య గూడెం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ గారి నాయనమ్మ రూపిక సారమ్మ (80) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా రేపు ఆమె దశదినకర్మ (పదో రోజు కార్యం) జరగనున్న నేపథ్యంలో నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు శనివారం నాడు చెన్నారావుపేట మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.?అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి సహకారంతో మృతురాలి కుమారుడైన రూపిక బాబు మరియు వారి కుటుంబ సభ్యులకు దశదినకర్మ ఖర్చుల నిమిత్తం 50 కిలోల బియ్యాన్ని తొగరు చెన్నారెడ్డి గారు స్వయంగా అందజేశారు. ఈ కష్టసమయంలో సాయం అందించి ఆదుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి, మాజీ వైస్ చైర్మన్ చెన్నారెడ్డి గారికి మృతురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్,వార్డు మెంబర్ గడికొప్పుల సాంబయ్య మాజీ వార్డు మెంబర్ మంచాల సారయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోతరాజు నర్సయ్య టేకుల బాబు గాదె అశోక్ మంచాల అమరేష్ కాలేపాక ఎల్లస్వామి కుమారస్వామి ఏలీయా శ్రీను ప్రభాకర్ పానిగంటి కొమ్మలు,సౌరపు బాబు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహానికి అడ్డుగా ట్రాఫిక్ పోస్టులు, ఫ్లెక్సీలు

- తక్షణమే తొలగించాలని ఏసీపీకి వినతి

**రామగుండం జూన్ 6 (ప్రజాతీర్పు)**




ఎన్టీపీసీ ఎఫ్.సి.ఐ. క్రాస్ రోడ్డు వద్ద ప్రతిష్టించిన డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి అటు ట్రాఫిక్ పోస్టులు, ఇటు ఫ్లెక్సీలతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విగ్రహం యొక్క అందానికి, ఆ ప్రాంతంలో నెలకొన్న ప్రశాంతతకు విఘాతం కలుగుతోందని 'డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సెలబ్రేషన్స్ కమిటీ' ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మేరకు సమస్యను పరిష్కరించాలని కోరుతూ కమిటీ చైర్మన్ డాక్టర్ దుర్గం నర్సయ్య, వైస్ చైర్మన్ ఆట ఉమేష్వర్ ఆధ్వర్యంలో రామగుండం ఏసీపీకి వినతిపత్రం అందజేశారు. విగ్రహం ముందుభాగంలోనే ట్రాఫిక్ సిగ్నల్ పోస్టు ఉండటంతో విగ్రహ దర్శనానికి ఆటంకం కలుగుతోందని కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. అంతేకాకుండా, సిమెంట్ బెంచీలను సైతం విగ్రహానికి ఇరువైపులా ఏర్పాటు చేయడం వల్ల విగ్రహం యొక్క శోభ తగ్గుతోందని వారు వాపోయారు. మున్సిపల్ ఆఫీసు వద్ద ఉన్న ట్రాఫిక్ పోస్టు తరహాలోనే, ఇక్కడ కూడా రోడ్డుకు అవతలి వైపు ట్రాఫిక్ పోస్టును మార్చి, విగ్రహం యొక్క హుందాతనాన్ని కాపాడాలని వారు విన్నవించారు. విగ్రహం చుట్టూ ఉన్న గ్రిల్స్‌కు అడ్డగోలుగా ఫ్లెక్సీ బ్యానర్లు కడుతుండటంతో అంబేడ్కర్ విగ్రహం బయటకు కనిపించకుండా పోతోందని కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది విగ్రహం యొక్క గౌరవానికి భంగకరమని, వెంటనే గ్రిల్స్‌కు ఫ్లెక్సీలు కట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఏసీపీని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హత లేని వారికి కేటాయించిన గృహాలను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి

- ఐ ఎఫ్ ఏ సి అధ్యక్షులు జహంగీర్ పాషా

**(వినోద్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్) జూన్ 06:-**



పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న నిరుపేదల గృహ పథకంలో అర్హత లేని వ్యక్తులు లబ్ధి పొందుతున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని ఇంటర్నేషనల్ ఫోరం ఆఫ్ యాంటీ కరప్షన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జహంగీర్ పాషా డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న ఒక వ్యక్తి కుటుంబానికి ఇప్పటికే ఆస్తులు, నివాస గృహాలు ఉన్నప్పటికీ నిరుపేదల పథకం ప్రయోజనం పొందినట్లు స్థానికుల నుంచి ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. పేదలు, నిరాశ్రయులు, నిజమైన అర్హుల కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి గృహాలను నిర్మిస్తుంటే, అర్హత లేని వారు లబ్ధి పొందడం వల్ల నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ, హౌసింగ్ మరియు సంబంధిత శాఖల అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని కోరారు. విచారణలో ఆరోపణలు నిజమని తేలితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు అర్హత లేని వారికి కేటాయించిన గృహాలను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అసలు ఉద్దేశ్యం పేదలకు మేలు చేయడమేనని, అందువల్ల పారదర్శకతతో అమలు జరిగేలా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జహంగీర్ పాషా విజ్ఞప్తి చేశారు.ఈ ఆరోపణలు ఫిర్యాదుదారులు చేసిన ఆరోపణల ఆధారంగా మాత్రమే ఉన్నాయి. సంబంధిత అధికారుల విచారణ అనంతరం వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

## వడదెబ్బతో మిల్లు గుమస్తా లక్ష్మణ్ మృతి

**జమ్మికుంట, జూన్ 06 ప్రజాతీర్పు**



జమ్మికుంట పట్టణంలో ఎండల తీవ్రతకు ఓ వ్యక్తి బలి అయ్యాడు. స్థానిక ఒక మిల్లులో గుమస్తాగా పనిచేస్తున్న ఆడెపు లక్ష్మణ్ (45) వడదెబ్బతో శనివారం మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణానికి చెందిన ఆడెపు కనకయ్య కుమారుడైన లక్ష్మణ్ మిల్లులో గుమస్తాగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా ఎండలు తీవ్రంగా దంచికొడుతుండటంతో ఆయన వడదెబ్బకు గురయ్యాడు. దీని ప్రభావంతో గత రెండు రోజులుగా తీవ్రమైన విరేచనాలతో బాధపడ్డాడు. శరీరంలో నీటి శాతం పూర్తిగా తగ్గిపోవడంతో పరిస్థితి విషమించి ఆయన శనివారం మరణించాడు. కష్టపడి పనిచేస్తూ భార్య, ఇద్దరు పిల్లలను సాకే లక్ష్మణ్ అకాల మరణంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. సంపాదించే వ్యక్తి దూరమవడంతో ఆయన కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

### కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా

# నగరాభివృద్ధికి సహకరించాలి

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక క్లస్టర్ స్థాయి వార్డు సభలో మేయర్ మహంకాళి స్వామి పిలుపు

**గోదావరిఖని, జూన్ 6 ,(ప్రజా తీర్పు)**



కులాలు, మతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రామగుండం నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రామగుండం మేయర్ మహంకాళి స్వామి పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం యైటింక్లయిన్ కాలనీలో 12, 13, 14, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23, 44, 45, 46 డివిజన్లకు సంబంధించిన క్లస్టర్ స్థాయి వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ నాయకత్వంలో రామగుండం నగరంలో సుమారు రూ.1,000 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను ప్రజలు పాటించాలని, చెత్తను తడి--పొడి వ్యర్థాలుగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలో వరద ముప్పు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గత రెండు నెలలుగా డివిజన్లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ కాలువల పూడిక తొలగింపు పనులు చేపడుతున్నామని, అంటువ్యాధుల నివారణకు దోమల నియంత్రణ చర్యలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. నగరంలోని ప్రతి ఇంటికి నిరంతరాయంగా రక్షిత మంచినీరు అందించేందుకు ఎమ్మెల్యే చొరవతో రూ.100 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో కొత్త పైప్‌లైన్లు, ఎనిమిది నీటి నిల్వ ట్యాంకుల నిర్మాణం చేపట్టి భవిష్యత్తులో నీటి ఎద్దడి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా సింగరేణి సంస్థ రూ.27 కోట్లతో చేపట్టనున్న పనుల ద్వారా కార్మిక కుటుంబాలకు కూడా రక్షిత మంచినీటి సరఫరా అందుబాటులోకి రానుందని చెప్పారు. యైటింక్లయిన్ కాలనీ, గోపాల్‌నగర్ తదితర ప్రాంతాల్లో గతంలో ఎదురైన వరద సమస్యలను దృష్టిలో ఉంచుకుని రూ.5 కోట్లతో పక్కా డ్రెయినేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. భూగర్భ జలమట్టం పెంపునకు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.

### వర్షాకాలంపై అవగాహన

సభలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అల్లూరు పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి మాట్లాడుతూ దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరం వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. 14 సంవత్సరాల బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అటవీ శాఖ అధికారులు వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి సంరక్షించాలని కోరగా, ఎంఆర్వో రవీందర్ ఓటరు జాబితా ప్రత్యేక సర్వే (ఎస్ఐఆర్) ప్రక్రియపై అవగాహన కల్పించారు. నగర పాలక సంస్థ ఏసీపీ శ్రీహరి మాన్‌సూన్ కార్యాచరణ ప్రణాళికను వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ధర్మపురిలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తాం..

- గోదావరిలో మురుగు నీరు కలవకుండా ప్రత్యేక చర్యలు..
- రాష్ట్ర సాంఘీక క సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 06**

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థను ఆధునికరించి ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఇందుకు స్థానిక నాయకులు ప్రజలు సహకరించాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. శనివారం ధర్మపురి పట్టణంలో మార్నింగ్ వాక్ నిర్వహించిన మంత్రి అడ్లూరి గోదావరి పుష్కర ఘాట్లతో పాటు పట్టణంలోని పలు వార్డులను సందర్శించి డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ వచ్చే గోదావరి పుష్కరాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని మంత్రి అన్నారు. ధర్మపురి పట్టణంలో ప్రజలతోపాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తామని మంత్రి తెలిపారు. పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. ధర్మపురి డ్రైనేజీ నీరు గోదావరిలో కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. పవిత్ర గోదావరి నదిలో పుణ్య స్థానాలు ఆచరించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు.




## రైతులను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వం

- స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి
- గుమ్మడి వెంకన్న

**గోదావరిఖని, జూన్ 6,( ప్రజా తీర్పు):**

రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేస్తోందని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) రాష్ట్ర నాయకులు గుమ్మడి వెంకన్న విమర్శించారు. సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా అనుబంధ అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం అంతర్గాం మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మడి వెంకన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2026-27 సంవత్సరానికి 14 రకాల ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను ప్రకటించినప్పటికీ, స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు.అధికారంలోకి రాకముందు సమగ్ర వ్యవసాయ ఉత్పత్తి వ్యయాన్ని ఆధారంగా తీసుకుని కనీస మద్దతు ధరలు నిర్ణయిస్తామని హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించిందన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డీజిల్, విద్యుత్తు, కూలీల వేతనాలు వంటి వ్యవసాయ ఖర్చులు భారీగా పెరిగినా వాటిని పరిగణనలోకి తీసుకోకుండా ఎంఎస్పీలను ప్రకటించడం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నట్టేనని పేర్కొన్నారు. పంటలు పండించి మార్కెట్‌కు తీసుకెళ్లిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా లభించడం లేదని, మధ్యవర్తుల చేతుల్లో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరి, మొక్కజొన్న, పత్తి, కంది వంటి పంటలకు కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించకపోవడంతో రైతులు తక్కువ ధరలకు పంటలను విక్రయించాల్సి వస్తోందన్నారు.రైతులు ప్రతి సీజన్‌లో ఆందోళనలకు దిగిన తర్వాతే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసి స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా, అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు ఆడేపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, బి. దేవన్న, కోడిపుంజుల లక్ష్మి, పెద్దంపేట మాజీ సర్పంచ్ మార్త రాధ, గట్టయ్య, రాజమల్లు వెంకటమ్మ పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఏ డిఎంసి పోస్టును ఎలా నియమిస్తారు

### బిఆర్ఎస్ మహిళ విభాగం పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ

**నర్సంపేట, జూన్ 05 (ప్రజా తీర్పు ప్రతినిధి)**



నర్సంపేట పట్టణ మున్సిపల్ పరిధిలో అసిస్టెంట్ డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ గా ఎలాంటి అర్హత లేని వారిని నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నోటిఫికేషన్ లేకుండా ఎలా నియమిస్తారని దీ=నా పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని స్వయం సంఘాలుగా ఏర్పడి పట్టణ సమాఖ్య టిఎల్ఎఫ్ పరిధిలో 51 ఎస్ ఎల్ ఎఫ్ సంఘాలు పనిచేస్తున్నాయి. ఈ సంఘాల ఆర్థిక లావాదేవీలు చూడడానికి మహిళలను చైతన్యవంతులు గా చేయడానికి ఆర్పీలు ఉంటారు. వీరిపై పర్యవేక్షణ చేయడానికి ఏ డి ఎం సి, డి ఎం సి లు ఉంటారు. గతంలో పనిచేసిన ఏడిఎంసీ బదిలీపై వెళ్లారు తమ స్థానంలో కొత్తగా జనగామ నుండి ఏ డి ఎం సి వాణిశ్రీ గారు బదిలీపై నర్సంపేట మున్సిపాలిటీకి వచ్చారు కానీ ఆమెను జాయిన్ కావద్దని మున్సిపల్ కమిషనర్ పాలకవర్గం హుఖుం జారి చేశారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో ఉంటూజీతంతీసుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఏడిఎంసీగా నిన్నటిదాకా టిఎల్ఎఫ్ అధ్యక్షురాలుగా పనిచేసిన నీరుజనను నియమించాలని కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్ చెప్పడంలో ఆంతర్యమేంటని ఏ డి ఎం సి పోస్టు ఏమైనా నామినేటెడ్ పోస్ట అని ప్రశ్నించారు. కొత్త పోస్టు మంజూరు కావాలంటే హైదరాబాద్ మెప్మా నుండి జిల్లా కలెక్టర్ ద్వారా నోటిఫికేషన్ ఇవ్వాలి ఏడి ఎం సి క్వాలిఫికేషన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ లో సోషియాలజీ డిపార్ట్మెంట్ లేదా ఎమ్మెస్ డబ్ల్యూ తో పాటు పి జి డి సి ఏ చేసి కనీసం ఐదు సంవత్సరాల అనుభవం గ్రూపుల మీద ఉండాలి ఇలాంటి నిబంధనలను పాతరెసి టియల్ ఎఫ్ ఓబి కి సమాచారం ఇవ్వకుండా రాజీనామా చేసి, గత రెండు సంవత్సరాలుగా టి ఎల్ ఎఫ్ లో జరిగిన ఆర్థిక లావాదేవీలపై సోషల్ ఆడిట్ నిర్వహించి మహాసభ జరుపకుండా ఎలా రాజీనామా చేసి ఎడిఎంసి బాధ్యతలు తీసుకుంటుందని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ ద్వారా అర్హులను నియమించాలని లేకుంటే బిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలోఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయిని సునీత, విజయ రాణి, స్వరూప, ,రేణుక, పద్మ, లింగమ్మ పాల్గొన్నారు.

# భైంసా అభివృద్ధికి సమష్టి కృషి అవసరం

- ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 06(ప్రజాతీర్పు ):**





భైంసా మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం భైంసా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపాలిటీ అభివృద్ధి సమీక్ష సమావేశంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వెంటనే పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించి పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో వరదల నివారణ చర్యలు, ఘన వ్యర్థాల నిర్వహణ, పట్టణ పరిశుభ్రత, మొక్కల నాటకం, ఎస్ఐఆర్ ప్రక్రియ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశాలపై సమగ్ర కార్యాచరణ రూపొందించేందుకు త్వరలోనే మరో సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఎమ్మెల్యే రామారావ్ పటేల్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి విభేదాలకు తావు లేకుండా అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా కౌన్సిలర్లు చొరవ చూపాలని కోరారు. సమస్యలు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించాలని పేర్కొన్నారు.

**సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలపై కఠిన చర్యలు**

ప్రజలంతా సామరస్య వాతావరణంలో కలిసి మెలిసి జీవించాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. వ్యక్తిగత దూషణలు, విద్వేష పూరిత వ్యాఖ్యలు లేదా కల్లోలాలు సృష్టించే విధంగా వ్యవహరించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ సాయి కిరణ్, మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, మున్సిపల్ కమిషనర్ యాదయ్య, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో గ్రామ సభలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇల్లందు కోరం కనకయ్య

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) జూన్ 06**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక భాగంగా మున్సిపాలిటి, మండలంలో జరిగిన వార్డు, గ్రామ సభలలో పాల్గొన్న . ఎమ్మెల్యే కనకయ్య .వర్షాకాలం సన్నద్ధత దృష్ట్యా ప్రజలలో అవగాహన కొరకు ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న సభలకు ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హజరు..మొక్కల పెంపకం మనందరి సమాజిక భాధ్యతగా తీసుకోవాలి-ఎమ్మెల్యే కనకయ్య ప్రతి ఒక్కరు తమ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి..పట్టణపల్లె ప్రాంతాలలో అధికారులు మీకు అందుబాటులో ఉంటారు, మనందరం శుభ్రతను పటిస్తేనే అంటువ్యాధులను జయించగలం..పల్లె ప్రాంతాలలో రైతులు అంతా అంతర మార్పిడి పంటలపై దృష్టి సారించాలి.ప్రతి ప్రాంతం అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుంది..మహిళ సోదరిమణుల ఆశీసులతో ఏర్పడిన ఈ ప్రభుత్వం, ప్రతి పథకంలో మహిళలకు పెద్ద పీట వేస్తుంది, వారి పేరు మీదుగనే పథకాలు ఇస్తుందిగత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించి అప్పుల పాలు చేసి పోతేఈ ప్రభుత్వం అప్పులు అసలు,వడ్డీలు చెల్లిస్తూ పేదలకు సంక్షేమ పథకాలు ఇస్తుంది..అర్హులైన పేదలకు ఉచిత విధ్యుత్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చాం, మలి విడత ఇస్తున్నాం..గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇవ్వలే, కాని మన ప్రభుత్వం లో రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నాం..ఇంకా సంక్షేమ పథకాలు అందని ఆర్హులైన లబ్ధిధారులు ఇప్పుడు జరిగే సభలలో అర్జీ పెంటండి మంజూరు భాధ్యత ప్రజా ప్రభుత్వానిది.మన ప్రాంతాలలో ఓటర్ ా×= ప్రక్రియ కొనసాగుతుంది,ఒకే ఇంట్లో ఓట్లు వేరు వేరు బూత్ లలో ఉన్నారు మార్పించుకొండి, దెగ్గర కెంద్రాలలో వచ్చేలా చూసుకొండి..తెలంగాణ ప్రజా ప్రభుత్వం వర్షాకాలం సన్నద్ధతదృష్యా నిర్వహిస్తున్న గ్రామ,వార్డు సభలలోభాగంగా ఇల్లందు పురపాలకం పరిధిలోని 07,08,09,12 వార్డులలో జరిగిన వార్డు సభలతో పాటు, ఇల్లందు మండలం చల్లసముద్రం గ్రామంలోనిర్వహించిన గ్రామ సభకు ముఖ్య అతిధిగా హజరైసమజా పరిసరాలు, పరిశుభ్రతతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపట్ల ప్రజలకు.ఆవగాన.కల్పించిన .ఇల్లందు వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్.బానోత్ రాంబాబు.ఇల్లందు పురపాలకం చైర్మెన్ వైస్ చైర్మెన్ దొడ్డా కిరణ్ మిత్ర డానెయల్ పెండేల రాజు ఇల్లందు పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు బొళ్ళ సూర్యం,మండల రాంమహేష్, కౌన్సలర్స్ గొపగాని రాజు గౌడ్, రేఖ స్వరూప రవి శంకర్, గందె పద్మ సదానందం, రంప రమ్య జాన్సన్, చిల్లా విజయ భారతి, సైదిమియా, కొర్లపాటి శివ కిరణ్, మెరుగు కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, హసీనా, పర్రె స్వర్ణలత శ్రీను,చల్లసముద్రం సర్పంచ్ యేపే శంకర్,పట్టణ మహిళ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప,నాయకులు తాటి భిక్షం,ఎస్ కె జానీ పాషా,కాకటి భార్గవ్,ఉల్లింగ సతిష్, ఎం డి మునావర్,హరినాథ్, ఇమామ్, రాకేష్,పురపాలకం కమిషనర్ సందీప్, ఎం పి డి ఓ. ధన్ సింగ్, వ్యవసాయ, వైధ్య, తదితర సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గోన్నారు

## వర్షాకాలం ముందస్తు చర్యలు చేపట్టిన మాజి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

**(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా) జూన్06 :-**



రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో బొంతు శ్రీదేవి యాదవ్ క్షేత్ర పర్యటన చేశారు. హైడ్రా అడిషనల్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మోహన్ రావు తో కలిసి సాయి నగర్ కాలనీ, టాటా మోటార్స్ మెయిన్ రోడ్, డీ మార్ట్ వద్ద ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్స్‌ను బొంతు శ్రీదేవి యాదవ్ అధికారులకు చూపించారు. ప్రతి వర్షానికి నీరు నిలిచే ఈ ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, డ్రైనేజీలను క్లియర్ చేయాలని హైడ్రా అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని కోరారు.వర్షాకాలం ముందే అధికారులు అప్రమత్తంగా ఉండి సమస్యలను పరిష్కరించాలని బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భరోసా కేంద్రం అవగాహన సదస్సులు...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 6.**




భరోసా కేంద్రం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం పోలాస గ్రామం మరియు జగిత్యాల పట్టణ బస్‌స్టాండ్ ప్రాంతంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భరోసా కేంద్రం అందిస్తున్న సేవలు, పోక్సో చట్టం, అత్యాచార నిరోధక చట్టాలు, సైబర్ స్టాకింగ్, సైబర్ నేరాలు, బాల్య వివాహాల నిషేధ చట్టం, మహిళలు మరియు చిన్నారుల రక్షణకు సంబంధించిన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే 100, 1098, 1930, 181 హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగం, లింగ సమానత్వం, లింగ సున్నితత్వం, పోక్సో చట్టం కింద నేరాలకు విధించే శిక్షల గురించి వివరించారు.ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

# ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జూన్ 10న మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ను ముట్టడి

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ

**(వినోద్, ప్రజా తీర్పు,మేడ్చల్ జిల్లా) జూన్ 06**



మేడ్చల్ జిల్లా, ఈసీఐఎల్, శనివారం దేశవ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, విద్యుత్ చార్జీలు, విద్యా వైద్య ఖర్చులు నిరంతరం పెరుగుతుండటంతో సామాన్య ప్రజల జీవితం దుర్భరంగా మారిందని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జూన్ 10న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించనున్నట్లు పార్టీ నాయకులు ప్రకటించారు. ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో శనివారం జరిగిన సీపీఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యవర్గ సమావేశంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్. బోస్ మాట్లాడుతూ, దేశంలో పెరుగుతున్న ధరలు ప్రజల జీవన ప్రమాణాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బియ్యం, పప్పులు,కూరగాయలు, వంటనూనె, పాలు, గ్యాస్ సిలిండర్ల ధరలు సామాన్య ప్రజలకు భారంగా మారాయని పేర్కొన్నారు.అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గుతున్నప్పటికీ దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గకపోవడం ప్రభుత్వాల వైఫల్యమని విమర్శించారు. ఎన్నికల సమయంలో అచ్చే దిన్, పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించిన ఆయన,కార్పొరేట్ సంస్థలకు వేల కోట్ల రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు పేదలు, మధ్యతరగతి ప్రజల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల,రైతాంగ సమస్యలు, విద్య వైద్య రంగాల సంక్షోభం దేశాన్ని తీవ్రమైన పరిస్థితుల్లోకి నెడుతున్నాయని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ, పెరుగుతున్న ధరలను వెంటనే నియంత్రించాలని, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తగ్గించాలని, నిత్యావసర వస్తువులపై ధరల నియంత్రణ వ్యవస్థను కట్టుదిట్టం చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. జూన్ 10న ఉదయం 11 గంటలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న భారీ నిరసన కార్యక్రమంలో కార్మికులు, రైతులు,మహిళలు, యువత, ఉద్యోగులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సమితి పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. దామోదర్ రెడ్డి, డి.జి. సాయిలు గౌడ్, ఎస్. శంకర్ రావు, కల్లూరు ధర్మేంద్ర, కె. స్వామి, రచ్చ కిషన్, సత్య ప్రసాద్, యాదయ్య, నిమ్మల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## వినాయకపురం పంచాయతీ అభివృద్ధే నా ధ్యేయం

కొవ్వాసి సి రాజు

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 6(ప్రజా తీర్పు )**



అశ్వారావుపేట మండలంలోని వినాయకపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కొవ్వాసి రాజు ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ..ఎన్నికల్లో తనపై నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి, ధనిక, పేద, మత, వర్గ బేధం లేకుండా అందరికీ అందుబాటులో ఉండి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహకారంతో అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు అందించడంతో పాటు, గ్రామ పంచాయతీకి వచ్చిన ప్రభుత్వ నిధులను వృధా చేయకుండా గుడి, బడి, మౌలిక సదుపాయాలు, సీసీ రోడ్లు, మురికి కాలువలు నిర్మించి, వీధి దీపాలను అమర్చి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని వెల్లడించారు.



## రుతుపవనాల రాక నేపథ్యంలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 06(ప్రజాతీర్పు ):**

మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాల్లో మిగిలి ఉన్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి వరి కొనుగోలు ప్రక్రియ, ఈ నెల 9న నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం, అలాగే నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని తెలిపారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా మిల్లులు, గోదాములకు తరలిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఖాళీ అయ్యాయని, మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జూన్ 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా నుంచి లబ్ధిదారులను తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సిఆర్కే ప్రజా తీర్పు భైంసా) జూన్ 06**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని ఈ రోజు ధర్మోర మరియు పంచగుడి గ్రామలలో, అలాగే కుబీర్ మండలంలోని అంతర్ణి గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో స్వర్గస్తులైన వారి బాధిత కుటుంబాలను ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, గారు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు ధైర్యం చెప్పి, ఈ కష్టకాలంలో తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## రోస్టర్ విధానంతో ఎస్సీలకు అన్యాయం

- పాయింట్ల కేటాయింపును పునఃసమీక్షించాలి
- సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. దుర్గం నగేష్

**గోదావరిఖని, జూన్ 6 ,(ప్రజా తీర్పు):**



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అమలవుతున్న రోస్టర్ విధానం వల్ల షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. దుర్గం నగేష్ ఆరోపించారు. నియామకాలకు సంబంధించిన రోస్టర్ పాయింట్ల కేటాయింపులో లోపాలు ఉన్నాయని, వాటిని వెంటనే సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రోస్టర్ విధానంలో తొలి 25 పాయింట్లను పరిశీలిస్తే ఎస్సీలకు తగిన ప్రాధాన్యం కల్పించలేదని పేర్కొన్నారు.రాజ్యాంగబద్ధంగా లభించాల్సిన రిజర్వేషన్ ప్రయోజనాలు అర్హులైన ఎస్సీ అభ్యర్థులకు పూర్తిస్థాయిలో అందే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు.ఉద్యోగ నియామకాల ప్రక్రియలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపును పునఃసమీక్షించి ఎస్సీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.లేకపోతే సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.



## నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన - గంటా రవి కుమార్, రాణా ప్రతాప్ రెడ్డి, మల్లాడి తిరుపతి రెడ్డి

**నర్సంపేట జూన్ 6 (ప్రజా తీర్పు)**

నర్సంపేట నియోజకవర్గం,నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్ అనూషలి దంపతుల కుమార్తె కు నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ,రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు...

## దళిత మహిళభూమిపై కన్నేసిన బడా నాయకులు

**ఆవేదన వ్యక్తం చేస్తున్న మహిళ**

**నర్సంపేఎట, జూన్ 05 (ప్రజా తీర్పు ప్రతినిధి)**



వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో దళిత మహిళా భూమి ఆక్రమణకు ప్రయత్నిస్తున్న బడా నాయకుడు వివరాలకు వెళితే నర్సంపేట పట్టణంలో పదో వార్డుల నివాసం ఉంటున్న ఆరేపల్లి పద్మ, భర్త: మనోహర్ స్వామి వయసు 60 వృత్తి గృహిణి (కులం) ఎస్సీ (మాదిగ)' నివాసం వరంగల్ రోడ్డు నర్సంపేట పదో వార్డులో నివాసం ఉంటున్నారు సర్వేనెంబర్ 702/21 లో 29 గుంటల భూమి గవర్నమెంట్ 11-09-1992 గల భూమి నీ ఆరేపల్లి పద్మ పేరు పై శాశ్వత పట్ట మంజూరు అయినది ఇట్టి భూమిలో అప్పటి నుండి నేటి వరకు ఇంటిని నిర్మించుకొని గత 33 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాము అందులో ఉన్నటువంటి కొంత ఖాళీ స్థలంపై కొంతమంది బయట వ్యక్తుల కన్ను పడింది ఈ భూమిని కబ్జా చేయటానికి చాలా రోజుల నుండి ప్రయత్నాలు చేస్తున్నారు ఈ క్రమంలో గత కొంతకాలం నుండి (మైసి శోభన్ బాబు తండ్రి యాకయ్య) అనే వ్యక్తి భూమి మీదకు వచ్చి ఆక్రమించుటకు ప్రయత్నాలు చేస్తున్నాడు మరియు అతనిపై మేము పలుమార్లు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ పెట్టాము అతను మరలా మేము మా భూమిలో ఇల్లు నిర్మించుటకు భూమిని సదులు చేస్తుండగా కొంతమంది వ్యక్తులని తీసుకువచ్చి మా పై దాడికి ప్రయత్నించాడు ఇట్టి విషయంపై మేము పోలీసులకి సంప్రదించగా వారు మైసి శోభన్ బాబు అనే వ్యక్తిని పిలిపించి విచారించగా అతని దగ్గర ఉన్న భూమి పత్రాలు పరిశీలించితే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పరిశీలించారు నాకు సదరు వ్యక్తుల భూమిని అమ్మినారు (భూమిని అమ్మిన అటువంటి వ్యక్తులు) (నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్) (1):నాగేల్లి పద్మ ,భర్త వెంకట్ నారాయణ గౌడ్ సర్వేనెంబర్ 700/2 డాక్యుమెంట్ నెంబర్ 4802/2022(311) గజాలు (2): గోనె పద్మ భర్త యువరాజ్ :218 గజాలు (సర్వేనెంబర్ 700/2)లిడాక్యుమెంట్ నెంబర్ 4086/2022 (3):గోనె యువరాజ్ తండ్రి స్వామి: సర్వేనెంబర్ 700/2. డాక్యుమెంట్ నెంబర్ 4090/2022 (220) గజాలు (4):నాగేల్లి అరవింద్ తండ్రి వెంకట్ నారాయణ గౌడ్ సర్వే నెంబర్ 700/2 డాక్యుమెంట్ నెంబర్ 4089/2022(241) గజాలు. (5):నాగేల్లి శివరాం తండ్రి వెంకటనారాయణ సర్వే నెంబర్ 700 /2 (242) గజాలు డాక్యుమెంట్ నెంబర్ 4087/2022. 10 గుంటల భూమి వీరి దగ్గర నేను భూమిని కొనుగోలు చేశానని మైసి శోభన్ బాబు పోలీసుల విచారణలో తెలిపాడు భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్ తప్పుడువని తేలడంతో సదరు వ్యక్తిని ఇకనుండి ఆరేపల్లి పద్మ భూమి మీదికి వెళ్ళకూడదు మరలా వెళ్లినచో చీటింగ్ కేసు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి సర్వేనెంబర్ 702/21 గల గల భూమిని తప్పుడు సర్వేనెంబర్ 700/2 నెంబర్ తో పేపర్లు సృష్టించి సదురు వ్యక్తిని వేధించ నందుకు నీపై క్రిమేలు కేసు పెడతామని నర్సంపేట గత సిఐ రఘుపతి గారు చెప్పడం జరిగినది మరలా మా భూమిలో మేము బోరు వేసుకుంటుండగా మరలా కొంతమంది వ్యక్తులు 1) మైసి శోభన్ బాబు 2)తడుగుల విజయ్. 3)ఈసం కుమార్ 4)రాజశేఖర్. 5)ఆరేపల్లి బాబు మరియు కొంతమంది వ్యక్తులు భూమి పైకి వచ్చి మాపై దాడికి ప్రయత్నించారు మరల మేము పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వగా మైసి శోభన్ బాబు అనే వ్యక్తి పోలీసులు విచారించకుండా కేసులు పెట్టకుండా తప్పుడు పత్రాలు ఉన్నాయని తెలిసినా కూడా తను కాపాడుతున్నాడు. (నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్) అధికారులతోటి మమ్మల్ని వేధించడం జరుగుతున్నది. ఈ వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని కోరుకుంటున్నాము.(1). మైసి శోభన్ బాబు (2).నాగేల్లి వెంకట్ నారాయణ గౌడ్ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు బిఆర్ఎస్ పార్టీ. (3). గోనే యువరాజ్ (4). పాల్వాయి శ్రీనివాస్ (నర్సంపేట మార్కెట్ చైర్మన్). ఈ పై వ్యక్తుల నుండి నాకు నా కుటుంబానికి ప్రాణహాని ఉన్నది దయచేసి అధికారులు మాకు న్యాయం చేయగలరని కోరుకుంటున్నాం.

## అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

**కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న**

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 6**



కరీంనగర్ నగరంలోని కెఈఎస్ గార్డెన్లో శనివారం నిర్వహించిన 11వ వార్డు సభలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 11 డివిజన్ తో పాటు పలు వార్డు సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల నరసన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్నదన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, వైద్య సేవలు తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వడ్డీలేని రుణాలను అందిస్తూ మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్నారని చెప్పారు. మహిళల అభ్యున్నతి ద్వారానే కుటుంబాలు, సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని అన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధితో పాటు కరీంనగర్ నగర అభివృద్ధిపైనా ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని ఆకుల నరసన్న తెలిపారు. నగరంలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనుల కోసం భారీగా నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ వార్డు సభలో 11వ డివిజన్‌కు చెందిన ప్రజలు, మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మదా, పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భూమిపూజ

**ఖానాపూర్, జూన్ 6(ప్రజా తీర్పు ప్రతినిధి):**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ అభివృద్ధిలో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శనివారం భూమిపూజ చేశారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికుల సౌకర్యార్థం రూ.16 లక్షల వ్యయంతో నిర్మించనున్న సులభ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా కొనుగోలు చేసిన జేసీబీ వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ప్రజా ప్రభుత్వంలో పట్టణాలు, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆర్టీసీ బస్టాండ్‌ను నాయకులతో కలిసి పరిశీలించి, ప్రయాణికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు స్వచ్ఛమైన, చల్లటి తాగునీరు అందుబాటులో ఉంచాలని డిపో మేనేజర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంక మౌనిక మహేందర్, వైస్ చైర్మన్ షోయబ్ హుస్సేన్,జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ రాజుర సత్యం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, కౌన్సిలర్లు, తహసిల్దార్ సుజాత ,నిమ్మల రమేష్, మేస పోచమ్మ, సింధుజ ప్రకాష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ గౌర్రె గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగిలి శంకర్,ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, నాయకులు మడిగెల గంగాధర్,జన్నారపు శంకర్, మేష సతీష్, నేత శ్యామ్, కడార్ల గంగ నరసయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీఎం పదవి ఎన్ని రోజులు వుంటాదో తెలియదు

**బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి...**

**( గుండేటిరాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 6.**

కాంగ్రెస్ పార్టీలో సీఎం పదవికి విలువ లేదని ఆ పదవీ ఎపుడు వుంటాదో, ఊడుతాదో ఎవరికి తెలియదని మాజీ మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు అని వివరించారు. కుంగిపోయినటువంటి పిల్లర్స్ మరమ్మత్తులు చేపట్టలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. మహారాష్ట్ర సీఎం తో మాట్లాడడానికి అపాయింట్ మెంట్ పొందలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు.రేవంత్ నిర్వాకం చూస్తుంటే తెలంగాణ ను ఎండవెట్టి పోలవరం ప్రాజెక్టు, చంద్రబాబుకు వంత పడుతున్నట్టు ఉన్నదన్నారు. తెలంగాణ భవిష్యత్తే బీఆర్ఎస్ తో ముడి ఉందన్నారు.కేసీఆర్ నాయకత్వం లేకుంటే తెలంగాణ రాష్ట్రం లేదన్నారు. తాగునీటి అవసరాలను గుర్తించి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిన వ్యక్తి కేసీఆర్ అని వివరించారు.ప్రాణహీత ప్రాజెక్టు ఎప్పుడైతే పూర్తి చేయలేదో అప్పటివరకు ఓట్లు అడిగే హక్కు రేవంత్ రెడ్డికి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పేర్కొన్న విధంగా మూడు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి కి ఆయన ఫ్యూచరే తప్పితే తెలంగాణ ఫ్యూచర్ పై ఆలోచనే లేదన్నారు. రాష్ట్రంలో కరువు ఏర్పడితే ప్రకృతి ప్రసాదించిన దానికి కంటే రేవంత్ రెడ్డి వైఫల్యం సృష్టించిన కరువుగానే పరిగణింపబడుతుందన్నారు .ఈ సమావేశంలో నాయకులు హరి చరణ్ రావు, రాజేందర్, వెంకటేశ్వర్ రావు, ప్రవీణ్,సురేందర్ తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి

**మంథని, జూన్-06(ప్రజాతీర్పు)**



ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పోరాటం కొనసాగుతుందని రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులను ఏకం చేస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఉద్యమకారుల కమిటీ ఏర్పాటు చేసిన తర్వాత కొన్ని రాజకీయ కుట్రలు ప్రారంభమయ్యాయని ఆమె ఆరోపించారు. తెలంగాణ ప్రకటన అనంతరం జెఏసి లో పనిచేసిన కొంతమంది నాయకులు గత ప్రభుత్వ కాలంలో పదవులు, లబ్ధులు పొందుతూ ఉద్యమకారుల సమస్యలను విస్మరించారని విమర్శించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఉద్యమకారుల హక్కుల కోసం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించని వారు ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చి కమిటీలపై పెత్తనం చేయాలని చూస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మాత్రం 2018 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ ఉద్యమకారుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారుల అంశాలు చేర్చేందుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. అలాగే ఉద్యమకారులను గుర్తించేందుకు కేకే కమిటీ ఏర్పాటు చేయాలంటూ పలు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చినట్లు తెలిపారు. జెఏసి పై తమకు గౌరవం ఉందని, అయితే ఉద్యమకారుల కమిటీలో కొందరు ఆధిపత్యం చెలాయించే ప్రయత్నాలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం, కమిటీ సభ్యులు నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరారు.

## లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్‌లో మేకల మారుతి యాదవ్‌కు చోటు

**రామగిరి, జూన్ 06 (ప్రజాతీర్పు)**



రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ పదవీకాలం జూన్ 30తో ముగియనుంది. అయితే ఆయన నాయకత్వంలో క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన లయన్స్ క్లబ్ జిల్లా నాయకత్వం, 2026-27 సంవత్సరానికి ఏర్పాటు చేసిన జిల్లా క్యాబినెట్‌లో ఆయనకు స్థానం కల్పించింది. ఈ సందర్భంగా జిల్లా క్యాబినెట్‌లో చోటు దక్కడం పట్ల మేకల మారుతి యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా క్యాబినెట్‌లో అవకాశం రావడం తన వ్యక్తిగత గుర్తింపు మాత్రమే కాదని, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యులందరి సేవా తపనకు, సమిష్టి కృషికి లభించిన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా మరింత అంకితభావంతో పనిచేస్తూ సేవా కార్యక్రమాలను విస్తృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ 320జి.. ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్ జిల్లాల పరిధిలోని 94 లయన్స్ క్లబ్‌లకు 2026-27 సంవత్సరానికి జిల్లా గవర్నర్‌గా మోర బద్రేశం, మొదటి ఉప గవర్నర్‌గా గుటుక చంద్రప్రకాశ్, రెండవ ఉప గవర్నర్‌గా ఉదరి చంద్రమోహన్ ఎన్నికయ్యారు. వీరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా క్యాబినెట్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించి, క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్‌ను జిల్లా క్యాబినెట్‌కు ఎంపిక చేశారు. జిల్లా క్యాబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నేడు 7న కరీంనగర్‌లోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా తనను జిల్లా క్యాబినెట్‌కు ఎంపిక చేసిన జిల్లా గవర్నర్ మోర బద్రేశం, ఉప గవర్నర్లు గుటుక చంద్రప్రకాశ్, ఉదరి చంద్రమోహన్‌లకు, అలాగే సహకరించిన రీజినల్ చైర్మన్ శశాంక్, జోనల్ చైర్మన్ వెంకటేశ్వర్లుకు, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యులందరికీ మేకల మారుతి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా క్యాబినెట్‌లో స్థానం దక్కిన మేకల మారుతి యాదవ్‌కు క్లబ్ సభ్యులు, లయన్స్ నాయకులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## నేత్రదానంతో ఇద్దరికి కంటి చూపు కుటుంబ పెద్దను కోల్పోయిన బాధలోనూ గొప్ప నిర్ణయం

**రామగిరి, జూన్-06(ప్రజాతీర్పు)**




రామగిరి మండలం చందనాపూర్ గ్రామానికి చెందిన పొన్నం సారయ్య గౌడ్ వయస్సు 55 మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలోనూ మానవత్వాన్ని చాటుతూ నేత్రదానానికి అంగీకరించారు. కుటుంబ పెద్దను కోల్పోయిన దుఃఖాన్ని పక్కనబెట్టి మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉన్నత భావంతో తీసుకున్న ఈ నిర్ణయం ఆదర్శప్రాయంగా నిలిచింది. కుటుంబ సభ్యుల సమ్మతితో సేకరించిన రెండు కార్నియాల ద్వారా ఇద్దరు దృష్టిలోపం ఉన్న వ్యక్తులకు చూపు ప్రసాదించే అవకాశం లభించింది. ఈ విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్, ఉమ్మడి కమాన్ పూర్ మండలం మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి వెంటనే స్పందించి, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ప్రచార కార్యదర్శి కేఎస్ వాసు, అలాగే ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్‌లను సంప్రదించి నేత్రాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ, నేత్రదానానికి అంగీకరించిన సారయ్య గౌడ్ భార్య సరోజన, కుమారులు అభిషేక్, కిషోర్, రాకేష్‌తో పాటు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వారి నిర్ణయం మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జల్లారం గ్రామ సర్పంచ్ మంజుల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ సాగర్ రావు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని కుటుంబ సభ్యులను అభినందించారు. నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు, కార్యక్రమాన్ని సమన్వయం చేసిన సదాశయ ఫౌండేషన్ సభ్యులకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగు నింపే మహాదానం నేత్రదానమని, ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకుని ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# జూన్ 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్ష సమావేశం

**నిర్మల్ జిల్లాప్రతినిధి,జూన్ 06 (ప్రజాతీర్పు )**



జూన్ 20, 2026న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయడానికి సంబంధించి శనివారం నిర్మల్ జిల్లా కోర్టు హాలులో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి , జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హాజరై కోర్టు డ్యూటీ ఆఫీసర్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్‌లో పరిష్కరించదగిన కేసులను గుర్తించడం, రాజీ ద్వారా పరిష్కారం సాధించే అవకాశాలను పెంపొందించడం, పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. జూన్ 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ వివాదాలను పరస్పర అంగీకారంతో పరిష్కరిం చుకోవాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు డ్యూటీ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# భూనిర్వాసితుల పట్ల సింగరేణి వైఖరి నిజాం పాలనను తలపిస్తోంది

## బిజెపి నాయకులు మొలుమూరి శ్రీనివాస్

**రామగిరి, జూన్-06(ప్రజాతీర్పు)**



రామగిరి మండలంలో సింగరేణి యాజమాన్యం భూనిర్వాసితుల పట్ల అనుసరిస్తున్న వైఖరి నిజాం పాలనను తలపించే విధంగా ఉందని బిజెపి నాయకులు అలాగే ఎంపిటిసి ల ఫోరం మాజీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. భూనిర్వాసితులు తమ వ్యక్తిగత అవసరాల కోసం, ముఖ్యంగా కూతురు వివాహం, కుటుంబ అత్యవసర ఖర్చులు, తల్లిదండ్రుల ఆరోగ్య చికిత్సల కోసం తమ ప్లాట్లు లేదా ఆస్తులను విక్రయించుకోవాలనుకుంటే రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆదేశాలున్నాయని చెప్పి రిజిస్ట్రేషన్ ప్రక్రియను అడ్డుకోవడం అధికారుల నిరంకుశ వైఖరికి నిదర్శనం. ప్రజల ఆస్తులపై హక్కులను కాలరాస్తూ, భూనిర్వాసితులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు. సింగరేణి ఏరియా-3 అధికారులు ఆడుతున్న ఈ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు అని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఒక సర్వే నంబర్‌లో 50 ఎకరాల భూమి ఉండి, సింగరేణికి కేవలం 20 ఎకరాలు మాత్రమే అవసరమైనప్పటికీ, మొత్తం సర్వే నంబర్‌లో ఉన్న భూములన్నింటిపై రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం అన్యాయమని ఆయన అన్నారు. అవసరమైన భూమిని మాత్రమే స్వాధీనం చేసుకోవాల్సిన చోట సంబంధం లేని భూముల యజమానుల హక్కులను కూడా హరించడం సమంజసం కాదన్నారు. అంతే కాకుండా, రామగిరి మండలంలోని సింగరేణి ప్రభావిత గ్రామాల్లో 10 నుంచి 15 సంవత్సరాల క్రితం భూనిర్వాసితులకు పునరావాసంలో భాగంగా కేటాయించిన భూములు, ప్లాట్లు మరియు ఆస్తుల రిజిస్ట్రేషన్లను కూడా ప్రస్తుతం అడ్డుకోవడం మరింత అన్యాయమని ఆయన పేర్కొన్నారు. గతంలో అన్ని ప్రభుత్వ అనుమతులతో కేటాయించిన ఆస్తులపై నేడు ఆంక్షలు విధించడం వల్ల భూనిర్వాసిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. భూనిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లకు అనుమతులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే ఈ అంశాన్ని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, భూనిర్వాసితుల హక్కుల పరిరక్షణ కోసం న్యాయపరంగా హైకోర్టును ఆశ్రయించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ప్రజల హక్కులను కాలరాసే చర్యలను సహించబోమని, భూనిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని మొలుమూరి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకులు మేరుగు శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# వానాకాలం సీజన్ లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

## చందలా పూర్, ఇర్కోడ్ లిఫ్ట్ పనులు త్వరటగతిన పూర్తి చేయాలి

**సిద్దిపేట జూన్ 06(ప్రజా తీర్పు ప్రతినిధి ):**

- నియోజకవర్గం లో ఇరిగేషన్ పెండింగ్ పనులు పూర్తి చేయాలి.- అధికారులు సమన్వయం తో ఇరిగేషన్ సమస్యలు లేకుండా, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి..వచ్చే వానాకాలం సీజన్ కు ముందస్తు చర్యలు తీసుకోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా చూడాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఇరిగేషన్ అధికారులకు సూచించారు.. క్యాంప్ కార్యాలయం లో ఎస్ ఈ ఇరిగేషన్, ఈఈ, డి ఈ లతో పెండింగ్ పనుల పై సమీక్ష నిర్వహించారు ఈ సందర్బంగా చిన్నకోడూరు మండలం చందలాపూర్ గ్రామం లో నిర్మించే చందల పూర్ లిఫ్ట్, సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ వద్ద నిర్మించే ఇర్కోడ్ లిఫ్ట్ పనులు జాప్యం జరుగుతుందని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు.. నారాయణ రావు పేట మండలం గోపుల పూర్ గ్రామం వద్ద నిర్మించే గోపులా పూర్ చెక్ డ్యామ్ , చిన్నకోడూరు మండలం కస్తూరి పల్లి గ్రామం వద్ద నిర్మించే చెక్ డ్యామ్ పనులు ఇంకా ప్రారంభం కాలేదని, వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.. అదేవిదంగా ఇటీవల మంజూరు అయిన మిట్టపల్లి వద్ద గుండ్ల చెరువు కి వెళ్లే బ్రిడ్జ్ పనులు, రాఘవాపూర్ ఇంద్ర గూడెం పల్లె కుంట పనులు, ముండ్రాయి మెరుపు కుంట పనులు వేగవంతం గా పూర్తి చేయాలని చెప్పారు.. రంగనాయక సాగర్ నుండి అనంత సాగర్ కాలువ సర్వే పనులు 6కిలోమీటర్లకు 3కిలోమీటర్లు పూర్తి అయిందని మరో 3కిలోమీటర్లు సర్వే పూర్తి చేసి వచ్చే యాసంగి కి అనంతసాగర్ గ్రామానికి నీళ్లు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అల్లీపూర్ కర్ణాల కుంట కు అనంతగిరి రిజర్వాయర్ నుండి లిఫ్ట్ కి ప్రతిపాదనలు పంపాలి కర్ణాల కుంటకు నీళ్లు వచ్చే విధంగా చూడాలన్నారు.. నారాయణ రావు పేట మండలం లోని మల్కచెరువు వద్ద ఎల్ ఎంసీ ఆర్ డి 8 లోపలి నుండి పైప్ లైన్ వేయాలని దీని ద్వారా కింది గ్రామాలకు కూడ నీరు అందుతుందన్నారు.. చిన్నకోడూరు మండలం రంగాయ్ పల్లి ఎల్ఎం సి -ఎల్ ఎస్ ఎం1 కెనాల్ లైనింగ్ స్ట్రక్చర్స్ వెంటనే పూర్తి చేయాలని చెప్పారు.. మల్లన్న సాగర్ నుండి వచ్చే 4ఆర్ కాలువ లో భాగంగా రాఘవాపూర్ కన్నయ్య కుంటకు శాశ్వత కాలువ నిర్మాణం చేపట్టాలన్నారు.. పాలమాకుల ఊర చెరువు బ్లాస్టింగ్ పనులు చేపట్టాలని, నియోజకవర్గం లో పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ పనులు వెంటనే పూర్తి చేయాలని, అదేవిదంగా వానాకాలం సీజన్ కు రైతు లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు...ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సుధా కిరణ్, ఈఈ లు వీర స్వామి, రమేష్ జాదవ్, శంకర్, మరియు సదయ్య, డిఈ, ఏ ఈ లు ఉన్నారు...

# సీరోలు పోలీస్ స్టేషన్ లో గంజాయి, డ్రగ్స్ మహమ్మారి పై పలు సూచనలు

## అనుమాన వ్యక్తులపై నజర్ వెయ్యాలని జిల్లా ఎస్పీ హెచ్చరిక...

**కురవి/ సీరోలు జూన్ 06 (ప్రజా తీర్పు)**



మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీరోలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల ప్రజలకు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గంజాయి రహిత జిల్లాగా కావాలని,సీరోలు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి, డ్రగ్స్ మహమ్మారి భారీన పడకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నామని సీరోలు ఎస్సై గంద్ర సంతోష్ తెలిపారు.యువత తప్పు దారిలో వెళ్ళకుండా జాగ్రత్త అవసరం అని యువత ను కోరారు.గంజాయి, డ్రగ్స్ మహమ్మారి కి బానిస అయ్యితే కుటుంబ కలహాలు,హత్యలు,చైన్ స్నాచింగ్స్ ఇంకా కుటుంబ తగాదాలకు కూడా కారణం కావొచ్చు అని సీరోలు ఎస్సై గంద్ర.సంతోష్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.అందుకే మహబూబాబాద్ జిల్లా ను గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా ఏర్పాటు చేయ్యాలని వారు అన్నారు.

# జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన జోగేశ్వర్ జాదవ్

**సిద్దిపేట జూన్ 06(ప్రజా తీర్పు ప్రతినిధి )**



సిద్దిపేట జిల్లా కార్యాలయం లో ఈ రోజు జిల్లా రవాణా శాఖ అధికారిగా జోగేశ్వర్ జాదవ్ బాధ్యతలు చేపట్టిన అనంతరం శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ కె హైమావతి ని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. మన జిల్లాలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో రవాణా శాఖను రాష్ట్రంలోనే ముందు వరసలో నిలిపేలా పనిచేయాలని సూచించారు. ఇదివరకు డిటిఓ పనిచేసిన లక్షణ్ మంచిర్యాల జిల్లాకు బదిలీపై వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఏంవిఐ శివ స్వప్న తదితరులు ఉన్నారు.

# మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ పై దర్యాప్తుకు ఆదేశించిన జాతీయ ఎస్.టి కమిషన్

## మున్నేరు.. పాలేరు లింక్ కెనాల్ రద్దుకై సాగునీటి పోరాటంలో ముందడుగు.

**(పడాల రామారావు. ప్రజా తీర్పు.గార్ల మండల ప్రతినిధి,) జూన్ 6**



గార్ల. ప్రతిపాదిత మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ ప్రాజెక్టు ద్వారా గిరిజన ప్రాంతాలకు, స్థానిక ఎస్,టి జనాభాకు జరిగే తీవ్ర అన్యాయంపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎన్, సి, ఎస్, టి, అత్యంత ప్రాధాన్యతతో స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి నోటీసులు జారీ చేయడం పట్ల తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాల హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు ప్రజాసంఘాల నాయకులు రైతులతో సమన్వయంతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విశ్వ జంపాల మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన జీవో నెంబర్ 98ని తక్షణమే రద్దు చేయాలని, గిరిజనుల హక్కులను కాల రాసేలా సాగుతున్న పనులను నిలిపివేయాలని కోరుతూ గత ఏప్రిల్ 16, 2026న స్థానిక గిరిజన రైతులతో కలసి విశ్వ జంపాల జాతీయ ఎస్టీ కమిషన్‌కు సమగ్రమైన ఫిర్యాదు (పిటిషన్) సమర్పించారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన కమిషన్ (ఫైల్ నెం. చీజూ/ఐజుఎ-7762/జూ/1402/2026-=ూ-దీఎఖఎ/=ఖ-×××), భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 338ూ కింద ఉన్న అధికారాల ప్రకారం పూర్తి స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది.

**జాతీయ ఎస్టీ కమిషన్ జారీ చేసిన నోటీసులోని ముఖ్యమైన అంశాలు:**

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఉ డైరెక్టర్, అలాగే మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌లకు జాతీయ ఎస్టీ కమిషన్ అధికారిక నోటీసులు పంపింది. ఈ ప్రాజెక్టు మరియు జీవో 98 రద్దు అంశంపై తీసుకున్న చర్యలు, వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికను నోటీసు అందిన 30 రోజుల్లోగా కమిషన్‌కు సమర్పించాలని ఆదేశించింది. నిర్ణీత గడువులోగా సరైన సమాధానం లేదా నివేదిక రానట్లయితే, సివిల్ కోర్టుకు ఉండే అధికారాల ప్రకారం కమిషన్ సమన్లు జారీ చేసి అధికారులను వ్యక్తిగతంగా ఢిల్లీ లేదా ప్రాంతీయ కార్యాలయానికి హాజరు పరుస్తుందని ఆదేశించింది ఈ సందర్భంగా విశ్వ జంపాల మాట్లాడుతూ, "చట్ట విరుద్ధంగా, స్థానిక ఏజెన్సీ గిరిజన, ఆదివాసిల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా చేపట్టిన మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ ప్రాజెక్టు వల్ల వందలాది ఏజెన్సీ గిరిజన కుటుంబాలు భూములు కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉంది. ఈ అనాలోచిత ప్రాజెక్టుపై జాతీయ కమిషన్ స్పందించడం బాధితులకు దక్కిన తొలి విజయం. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం, స్థానిక జిల్లా యంత్రాంగం మొండి వైఖరి వీడి, జీవో నెం. 98ని రద్దు చేసి, ఈ ప్రాజెక్టును తక్షణమే నిలిపివేయాలి" అని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో గిరిజన హక్కుల పరిరక్షణ కోసం, వారి అడవి, భూమి హక్కుల కోసం తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో న్యాయపోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రముఖ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు ప్రముఖంగా ప్రచురించి, గిరిజనుల గొంతుకకు మద్దతు తెలపాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, మున్నేరు జలసాధన కమిటీ కన్వీనర్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, సిపిఎం మండల కార్యదర్శి అలువాల సత్యవతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గుగులోత్ సక్రు, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, రైతు సంఘం నాయకులు కత్తి సత్యం, పల్లెబోయిన లింగయ్య, వివిధ పార్టీల ప్రజా సంఘాల రైతు సంఘాల నాయకులు భూక్యా హరి నాయక్ అంబటి వీరస్వామి, బాదావత్ చంటి, జనార్ధన్, మీగడ శ్రీనివాస్, అశోక్, శ్యామ్, రాజేంద్రప్రసాద్, శేరిపురం మాజీ సర్పంచ్ సక్రు తదితరులు పాల్గొన్నారు




# పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐలాపూర్‌లో ప్రత్యేక గ్రామసభ

**కోరుట్ల జూన్ 6 (ప్రజాతీర్పు)**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఐలాపూర్ గ్రామంలో శనివారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ఘన వ్యర్థాల నిర్వహణ, మొక్కల పెంపకం, సురక్షిత తాగునీటి సరఫరా, జల సంరక్షణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో వోదెల రామకృష్ణ మాట్లాడుతూ వర్షాకాలంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడంతో పాటు, ప్రతి ఇంటి నుంచి వచ్చే వ్యర్థాలను తడి, పొడి, హానికర వ్యర్థాలుగా వేరు చేసి అందించాలని గ్రామస్తులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. అలాగే తాగునీటి వనరులను పరిరక్షించి, నీటి వృథాను నివారించేలా ప్రజల్లో అవగాహన పెంచాలని అన్నారు.ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను విజయవంతం చేయడంలో గ్రామస్థులందరూ భాగస్వాములు కావాలని, గ్రామాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు, గ్రామసభల్లో చురుకుగా పాల్గొనాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామకృష్ణ, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి రవళిక, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణకు గ్రామసభలు కీలక వేదికలుగా నిలుస్తాయని ఎంపీడీవో వోదెల రామకృష్ణ పేర్కొన్నారు.



# చిన్నారి హర్షిత పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట జూన్ 6 (ప్రజా తీర్పు)**

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన తోగరు రమాదేవి కుమారస్వామిల కుమారుడు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తోగరు పవన్ కుమార్-పల్లవి దంపతుల ప్రథమ పుత్రిక హర్షిత పటేల్ 2వ పుట్టినరోజు వేడుకల్లో ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, దుగ్గొండి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరు కిరణ్ రెడ్డి,దేశాయిపల్లి క్లస్టర్ ఇంచార్జ్ ఇంగోలి రాజేశ్వరరావు, దేశాయిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉత్తరేణి రాజబాబు, వెంకటాపురం సర్పంచ్ పొగాకు వెంకటేశ్వర్లు శోభారాణి, బిక్కజిపల్లి సర్పంచ్ బండారి రమేష్, మండల నాయకులు కొలుగురి సుమంత్, తదితరులు పాల్గొన్నారు.



# రేకుర్తి కంటి ఆసుపత్రికి మూడు అంతర్జాతీయ ఐఎస్ఓ ధృవపత్రాలు


**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 6**

కరీంనగర్ రేకుర్తిలోని లయన్స్ నేత్ర వైద్యశాలకు నాణ్యత, పర్యావరణ పరిరక్షణ, ఇంధన నిర్వహణ రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు అంతర్జాతీయ ప్రమాణాలైన ఐఎస్ఓ 9001:2015 (క్వాలిటీ మానేజ్మెంట్ సిస్టం ), ఐఎస్ఓ 14001: 2015 (ఎన్విరాన్మెంటల్ మానేజ్మెంట్ సిస్టం ), ఐఎస్ఓ 50001:2018 (ఎనర్జీ మేనేజ్మెంట్ సిస్టం ) ధృవపత్రాలను అందుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ ఎం ప్రకాష్ హోల్ల, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, హైమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య చేతుల మీదుగా శనివారం ఐఎస్ఓ ధృవపత్రాలను అందుకున్నారు. ఈ ధృవపత్రాల ప్రదానం ద్వారా కరీంనగర్ లయన్స్ నేత్ర వైద్యశాల రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ఇంధన వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో తమ నిబద్ధతను మరోసారి చాటుకుంది. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యయం వైద్యులను, సిబ్బందిని సహకరించిన ప్రతి ఒక్కరిని అభినందించారు.

# బొమ్మరం గ్రామంలో గ్రామ సభ విజయవంతం

## హాజరైన అన్ని శాఖల అధికారులు

**(వంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) జూన్ 6**



మెదక్ జిల్లా మాసాయిపేట మండలం బొమ్మరం గ్రామంలో ఈరోజు జరిగిన గ్రామసభ 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఈరోజు ముఖ్యంగా చర్చించిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ 2026 రూల్స్, పర్యావరణ దినోత్సవం, వాటర్ మేనేజ్మెంట్,గ్రామంలో ఉపాధి పనుల, ఆరోగ్యశాఖ సంబంధించి అగ్రికల్చర్ వ్యవసాయ శాఖ,విద్యాశాఖ, అలాగే ఎస్ ఐ ఆర్ సర్వే గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సంబంధించి ఎంఈఓ,హెచ్ఎం,రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి జిపిఓ, అగ్రికల్చర్ శాఖ ఏవో అధికారులు పాల్గొన్నారు.సర్పంచ్ మట్టెల రమేష్, వార్డు సభ్యులు మరియు గ్రామ సెక్రెటరీ గ్రామస్తులు గ్రామ సభలో పాల్గొనరు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020